ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -75 పేజీలు - 08 వెల - 06/-
శుక్రవారం 27 జూన్ 2025

# అనంత విశ్వంలో కొత్త గ్రహం

## జేమ్స్ వెబ్ టెలిస్కోప్ తో తొలి కొత్త గ్రహం ఆవిష్కరణ

- టీడబ్ల్యూప 7బి గా పేరు, అత్యంత తక్కువ బరువున్న గ్రహం ఇది
- యువ నక్షత్రం సీఈ యాంట్లియే చుట్టూ తిరుగుతున్న గ్రహం
- ధూళి వలయంలో దాగి ఉన్న గ్రహాన్ని గుర్తించిన ఇన్ఫ్రారెడ్ కెమెరాలు
- గ్రహాల ఏర్పాటుపై కొత్త విషయాలు తెలిపే కీలక ఆవిష్కరణ



2లో

# రోడ్డు ప్రమాదంలో ఏపీ పోలీసుల మృతి...

## సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

- కేసు విచారణకు హైదరాబాద్ వెళుతున్న ఏపీ పోలీసులు
- కోదాడ వద్ద రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో ఆలమూరు ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ మృతి
- మరో కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్‌లకు తీవ్ర గాయాలు
- మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అధికారులకు సీఎం ఆదేశం



## ఎస్సీఓ ఉమ్మడి ప్రకటనపై సంతకానికి

# రాజ్‌నాథ్ నిరాకరణ

- చైనాలో ఎస్సీఓ రక్షణ మంత్రుల భేటీలో కీలక పరిణామం
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని విధానంగా వాడుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ విమర్శ
- పహల్గామ్ దాడిని ప్రస్తావించిన రక్షణ మంత్రి, పాక్‌కు పరోక్ష చురకలు
- తీవ్ర భిన్నాభిప్రాయాలతో అసలు ఉమ్మడి ప్రకటన జారీనే చేయని ఎస్ సీఓ
- చైనా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ ద్వైపాక్షిక చర్చలు, సైనిక హాట్‌లైన్‌పై ప్రస్తావన

**న్యూఢిల్లీ,జూన్ 26(రిపబ్లిక్ న్యూస్)** అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారుమిగతాది 2లో...



# డ్రగ్స్‌పై కఠినచర్యలు

## గుంటూరు మారథాన్‌లో సీఎం చంద్రబాబు నాయుడు



మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం

ఏపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు

అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం




**గుంటూరు,జూన్ 26(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు.మిగతాది 2లో...



## ఉద్యోగులు, పెన్షనర్లకు

# తెలంగాణ సర్కార్ తీపికబురు

2లో

- పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం..
- రూ.180 కోట్లు విడుదల
- నిధుల విడుదలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సుమారు 26,519 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల హర్షం

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో

# వేగంగా అభివృద్ధి

## రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన షెకావత్, పవన్ కల్యాణ్

- రూ.375 కోట్లతో రాష్ట్రంలో చేపట్టనున్న పర్యాటక ప్రాజెక్టులు
- ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని తిలకించిన షెకావత్, పవన్
- గోదావరి రివర్ ఫ్రంట్ నుంచి ప్రాజెక్టు ప్రాంతం పరిశీలన
- హాజరైన రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు

**రాజమండ్రి,జూన్ 26(రిపబ్లిక్ న్యూస్)** రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం అంకురార్పణ జరిగింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం గోదావరి తీర ప్రాంత అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరంమిగతాది 2లో...





# ఆర్థిక క్రమశిక్షణ లోపించింది

- ఏపీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై జగన్ ధ్వజం
- రాజ్యాంగ ఉల్లంఘనలంటూ ఆరోపణ
- ఖనిజ సంపద తాకట్టు, సంఘటిత నిధి ప్రైవేటుపరం అంటూ విమర్శలు

2లో

# డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం

## : సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర హెచ్చరిక

- గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తామని ప్రమాణ స్వీకారం రోజే చెప్పానన్న రేవంత్
- డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన
- విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత అని స్పష్టం

**హైదరాబాద్,జూన్ 26(రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఫార్మా రంగాల్లో దేశానికే తలమానికంగా నిలుస్తోందని, అలాంటిది గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అది మనందరి వైఫల్యమే అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మిగతాది 2లో...





# రాజ్యాంగమే సర్వోన్నతం..

- తీర్పు చెప్పేటప్పుడు జడ్జిలు స్వతంత్రంగా ఆలోచించాలి.
- ప్రజలు ఏమనుకుంటారనేది పట్టించుకోవద్దు: సీజేఐ
- జస్టిస్ బి.ఆర్. గవాయ్ కీలక వ్యాఖ్యలు
- తన వరకు రాజ్యాంగమే సర్వోన్నతం.. పార్లమెంట్ కాదన్న సీజేఐ
- చట్టసభలకు రాజ్యాంగ మౌలిక స్వరూపం మార్చే అధికారం లేదని వెల్లడి
- మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన సన్మాన సభలో సీజేఐ ప్రసంగం

2లో

# అనంత విశ్వంలో కొత్త గ్రహం ఆవిష్కరణ

**న్యూఢిల్లీ,జూన్ 26(రిపబ్లిక్ న్యూస్)**
అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తూ, నాసాకు చెందిన ప్రఖ్యాత జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ (జేమ్స్ వెబ్) ఒక చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. సౌర కుటుంబం వెలుపల గ్రహాలపై పరిశోధనలు ప్రారంభించిన మూడేళ్ల అనంతరం, తొలిసారిగా ఓ సరికొత్త గ్రహాన్ని స్వయంగా గుర్తించి, ఖగోళ శాస్త్రంలో తనదైన ముద్ర వేసింది.

**బుల్లి గ్రహం 'టీడబ్ల్యూఏ 7బి' ఆవిష్కరణ**
జేమ్స్ వెబ్ ద్వారా ఆవిష్కృతమైన ఈ నూతన గ్రహానికి శాస్త్రవేత్తలు 'టీడబ్ల్యూఏ 7బి' అని నామకరణం చేశారు. ఇప్పటివరకు ప్రత్యక్షంగా చిత్రీకరించిన పరాయి గ్రహాల్లో ఇదే అత్యంత తక్కువ ద్రవ్యరాశి కలిగినది కావడం గమనార్హం. దీని బరువు మన సౌర కుటుంబంలోని గురు గ్రహంతో పోలిస్తే కేవలం 0.3 రెట్లు (భూమి కన్నా సుమారు 100 రెట్లు ఎక్కువ) మాత్రమే ఉంటుందని, గతంలో కనుగొన్న ఇలాంటి గ్రహాల కన్నా ఇది పది రెట్లు తేలికైనదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ బుల్లి గ్రహం, భూమి నుంచి సుమారు 111 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'సీఈ యాంట్లియే' (టీడబ్ల్యూఏ 7) అనే అతి పిన్న వయసు నక్షత్రం చుట్టూ పరిభ్రమిస్తోంది. ఈ నక్షత్రం వయసు కేవలం 64 లక్షల సంవత్సరాలు మాత్రమే.

**ఇన్‌ఫ్రారెడ్ కెమెరాల మాయాజాలం**
'టీడబ్ల్యూఏ 7బి' గ్రహాన్ని దాని మాతృ నక్షత్రమైన సీఈ యాంట్లియే చుట్టూ ఆవరించి ఉన్న ధూళి, శిథిలాల వలయంలో (%ఐవఎతీఱం ఎఱంష%) జేమ్స్ వెబ్ అత్యంత చాకచక్యంగా గుర్తించింది. టెలిస్కోప్‌లో అమర్చిన శక్తివంతమైన మిడ్-ఇన్‌ఫ్రారెడ్ ఇన్‌స్ట్రుమెంట్ (ఎంఐఆర్ఐ) మరియు దాని కరోనాగ్రాఫ్ ఈ ఆవిష్కరణలో కీలక పాత్ర పోషించాయి. కరోనాగ్రాఫ్ సహాయంతో నక్షత్రం నుంచి వెలువడే ప్రకాశవంతమైన కాంతిని నిరోధించి, దాని సమీపంలో పరిభ్రమిస్తున్న మసకబారిన గ్రహాన్ని విజయవంతంగా చిత్రీకరించారు. ధూళి వలయంలోని ఖాళీ ప్రదేశంలో ఈ గ్రహం ఉనికిని కనుగొనడం విశేషం.

**గ్రహాల ఏర్పాటుపై నూతన వెలుగులు**
ఈ ఆవిష్కరణ గ్రహాల ఏర్పాటు, పరిణామ క్రమంపై ఇప్పటికే ఉన్న సిద్ధాంతాలకు మరిన్ని కీలక ఆధారాలను అందిస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ముఖ్యంగా, యువ నక్షత్రాల చుట్టూ గ్రహాలు ఎలా ఏర్పడతాయో అర్థం చేసుకోవడానికి 'టీడబ్ల్యూఏ 7బి' ఒక ముఖ్యమైన కేస్ స్టడీగా ఉపయోగపడుతుంది. అత్యంత తక్కువ ద్రవ్యరాశి కలిగిన గ్రహాలను కూడా గుర్తించగల జేమ్స్ వెబ్ అమోఘమైన సామర్థ్యం, భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన ఆవిష్కరణలకు బాటలు వేస్తుందని పరిశోధకులు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిశోధన ద్వారా గ్రహాలు, వాటి చుట్టూ ఉండే ధూళి వలయాల మధ్య ఉండే సంక్లిష్టమైన సంబంధాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు వీలు కలుగుతుంది.

# తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు

**అమరావతి,జూన్ 26(రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.



**భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే**
సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు.

**45 శాతం వరకు రాయితీలకు ప్రతిపాదనలు**
స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.

**లేపాక్షిలో టెక్నాలజీ స్పేస్ సిటీ**
రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధానత్య ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి.

**తిరుపతిలో మాన్యుఫాక్చరింగ్ స్పేస్ సిటీ**
తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి %-% శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

**గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 శాతం వాటా**
గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ-2023... 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్-2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లైట్-స్పేస్ స్టేషన్, నెక్ట్స్ జెనరేషన్ లాంచ్ వెహికల్ (%చీ+ూఎ%), శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం వంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో వేగంగా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)
కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న రూ.375 కోట్ల నిధులతో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని గజేంద్ర సింగ్ షెకావత్, పవన్ కల్యాణ్ తిలకించారు. అనంతరం, గోదావరి తీరంలోని రివర్ ఫ్రంట్ వ్యూ పాయింట్ నుంచి అఖండ గోదావరి ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులు వారికి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా పర్యాటకం గణనీయంగా వృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. వీరితో పాటు కూటమి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, గిడ్డి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూడా హాజరయ్యారు. అలాగే, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## రాజ్యాంగమే సర్వోన్నతం..

**● మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన సన్మాన సభలో సీజేఐ ప్రసంగం**

పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలకు న్యాయమూర్తులు సంరక్షకులని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పేర్కొన్నారు. తీర్పు వెలువరించేటపుడు స్వతంత్రంగా ఆలోచించాలని న్యాయమూర్తులకు సూచించారు. తీర్పుపై ప్రజలు ఏమనుకుంటారనే విషయం పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు చేసే వ్యాఖ్యలు కోర్టు తీర్పులపై ప్రభావం చూపకూడదన్నారు. ఈమేరకు తన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతిలో నిన్న జరిగిన సన్మాన సభలో సీజేఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో రాజ్యాంగమే అత్యున్నతమని, ప్రజాస్వామ్యంలోని మూడు ప్రధాన అంగాలైన కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేస్తాయని జస్టిస్ బి.ఆర్. గవాయ్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని మార్చలేదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఆయన గుర్తుచేశారు. చాలామంది పార్లమెంటే అత్యున్నతమైనదని భావిస్తారని, కానీ తన అభిప్రాయం ప్రకారం భారత రాజ్యాంగమే సర్వోన్నతమని జస్టిస్ గవాయ్ చెప్పారు. "ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలలో ఏది గొప్పదనే చర్చ ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, ఈ మూడు వ్యవస్థలూ రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలోనే పనిచేస్తాయి," అని ఆయన వివరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చినంత మాత్రాన ఒక న్యాయమూర్తి స్వతంత్రుడైపోరని సీజేఐ అభిప్రాయపడ్డారు. "పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలకు తాము సంరక్షకులమనే విషయాన్ని న్యాయమూర్తులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మాకు కేవలం అధికారమే కాదు, బాధ్యత కూడా ఉంది," అని ఆయన నొక్కి చెప్పారు. తాను ఎప్పుడూ తన తీర్పులు, పని ద్వారానే మాట్లాడతానని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులకు కట్టుబడి ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. "బుల్డోజర్ చర్యలకు" వ్యతిరేకంగా తాను ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, నివాసం పొందే హక్కు అత్యున్నతమైనదని పేర్కొన్నారు. తాను ఆర్కిటెక్ట్ కావాలనుకున్నప్పటికీ, తన తండ్రి కోరిక మేరకు న్యాయవాది వృత్తిని ఎంచుకున్నానని జస్టిస్ గవాయ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నందుకు తన తండ్రి అరెస్ట్ కావడంతో న్యాయవాది కాలేకపోయారని తెలిపారు.

## డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే డ్రగ్స్ మాఫియాకు గట్టి హెచ్చరిక చేశానని, తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు కన్నెత్తి చూసినా వారి వెన్ను విరుస్తామని స్పష్టం చేశానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "తెలంగాణ అంటేనే ఉద్యమాలు, పోరాటాలకు పురిటిగడ్డ. అలాంటి గడ్డ డ్రగ్స్‌కు నిలయంగా మారితే అది రాష్ట్రానికే అవమానకరం" అని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుంటున్నారని, ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని హెచ్చరించారు. శత్రుదేశాలు ఒక దేశాన్ని దెబ్బతీయడానికి ఎలాంటి మార్గాలైనా ఎంచుకోవచ్చని, కొవిడ్ లాంటి వైరస్‌లను లేదా డ్రగ్స్‌ను కూడా ప్రయోగించవచ్చని అభిప్రాయపడ్డారు. మాదకద్రవ్యాలు రవాణా చేసే వారు తెలంగాణ సరిహద్దుల్లోకి అడుగుపెట్టాలంటేనే వణికిపోయేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు, పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఒకప్పుడు యుద్ధాలు, సైనికులు అనగానే పంజాబ్ రాష్ట్రం గుర్తుకు వచ్చేదని, అలాంటి పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యువతను సరైన మార్గంలో నడిపించి, అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే కొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశానికి ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు రాకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

డ్రగ్స్ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, పౌరులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సబ్జెక్టు టీచర్లు, పీఈటీలతో పాటు 'బిహేవియర్ అబ్జర్వర్స్'ను కూడా నియమించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల రూపంలో కూడా గంజాయి, డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని, ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో డ్రగ్స్ దొరికితే సంబంధిత యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అన్నారు.

## డ్రగ్స్‌పై కఠినచర్యలు

(మొదటి పేజీ తరువాయి)
మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ధి పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా డేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మద్యం ఆదాయంలో 2 శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రాబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణిచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించిందని సీఎం అన్నారు. ' గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్' పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు.

## ఎస్సీఓ ఉమ్మడి ప్రకటనపై సంతకానికి

# రాజ్‌నాథ్ నిరాకరణ

(మొదటి పేజీ తరువాయి)
ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది. సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్ సీఓ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. "ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్ సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవు" అని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించరాదని ఆయన పిలుపునిచ్చారు. ఈ చైనా పర్యటనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహా పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్ ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.

## ఆర్థిక క్రమశిక్షణ లోపించింది

### ఏపీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై జగన్ ధ్వజం

**అమరావతి,జూన్ 26(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను గాలికొదిలేసి, రాజ్యాంగ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, నిధుల సమీకరణ పద్ధతులపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. 2025 జూన్ 25న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) రెండో విడత నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీలు లేదా బాండ్లు) జారీని పూర్తి చేసిందని, 9.30 శాతం అధిక వడ్డీ (కూపన్) రేటుకు రూ. 5,526 కోట్లు సమీకరించిందని జగన్ తెలిపారు. దీంతో మొత్తం బాండ్ల విలువ రూ. 9,000 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏపీ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, నోటీసులు కూడా జారీ అయ్యాయని గుర్తుచేశారు. ఈ బాండ్ల ద్వారా సమీకరించిన నిధులను ప్రభుత్వ రెవెన్యూ వ్యయాల కోసం వినియోగిస్తున్నారని స్పష్టమవుతోందని ఆయన ఆరోపించారు.

రాజ్యాంగ నిబంధనలను పూర్తిగా విస్మరించి, అపూర్వమైన రీతిలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంఘటిత నిధిని వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిందని జగన్ దుయ్యబట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్వారా డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు జారీ చేసి, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండానే ప్రైవేటు వ్యక్తులు రాష్ట్ర ఖజానా నుంచి నిధులు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. ఎన్‌సీడీ బాండ్లకు అదనపు హామీగా, గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,91,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి అయిన ఖనిజ సంపదను కేవలం రూ. 9,000 కోట్ల బాండ్ల కోసం తాకట్టు పెట్టిందని జగన్ విమర్శించారు. రాష్ట్ర సంఘటిత నిధికి ఇలా ప్రైవేటు వ్యక్తులకు అనుమతి ఇవ్వడం, ఇంత భారీ మొత్తంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడం చూస్తుంటే, ఈ బాండ్లు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే రాష్ట్ర అభివృద్ధి రుణాల (ఎస్‌డీఎల్) కంటే ఎక్కువ సురక్షితమైనవిగా భావించాలా? అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ, ఏపీఎండీసీ బాండ్లను 9.30 శాతం అధిక వడ్డీ రేటుకు జారీ చేశారని, ఇది ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి రుణాలపై ఉన్న వడ్డీ రేటు కంటే 2.60 శాతం ఎక్కువని జగన్ తెలిపారు. ఈ అధిక వడ్డీ రేటు కారణంగా ఏపీఎండీసీపై ఏటా అదనంగా రూ. 235 కోట్ల భారం పడుతుందని, ఈ బాండ్ల కాలపరిమితి పదేళ్లుగా ఉందని తెలిసిందని అన్నారు. ఈ అదనపు భారం వల్ల లబ్ధి పొందింది ఎవరో ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ ఎన్‌సీడీల జారీతో, టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 13 నెలల కాలంలో సమీకరించిన బడ్జెట్, ఆఫ్-బడ్జెట్ రుణాలు, గత ప్రభుత్వం ఐదేళ్లలో తీసుకున్న రుణాల్లో 50 శాతానికి పైగా ఉన్నాయని జగన్ ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ప్రభుత్వ రుణాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, పారదర్శకత పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

**● పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం.. ● రూ.180 కోట్లు విడుదల**

**హైదరాబాద్,జూన్ 26(రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఓ శుభవార్త అందించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేసింది. మొత్తం రూ.180.30 కోట్ల విలువైన వైద్య బిల్లుల బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిధులను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండింగ్ బకాయిలను విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ చర్య ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

## రోడ్డు ప్రమాదంలో ఏపీ పోలీసుల మృతి...

### సీఎం చంద్రబాబు తీవ్ర విచారం




కేసు విచారణ నిమిత్తం కారులో హైదరాబాద్ వెళుతున్న ఏపీ పోలీసుల బృందం కోదాడ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురికావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఇద్దరు పోలీసులు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దురదృష్టకర సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎం. అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ ఈ ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్‌లకు అందుతున్న వైద్య సహాయం గురించి అధికారులతో మాట్లాడినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించినట్లు చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు, అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చంద్రబాబు వివరించారు. బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించండి

## : రాష్ట్ర ప్రభుత్వానికి కొత్తూరు సత్యం

**కర్నూలు ప్రతినిధి జూన్ 26(రిపబ్లిక్ న్యూస్)**



రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య నానాటికి పెరుగుతుందని ఉపాధి కల్పించాలని రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా కోరారు. గురువారం అయిన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగం కల్పించని పక్షంలో పెదదోవ పడే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఏ ఉపాధి లేని సంఖ్య నానాటికి పెరుగుతున్నదని, సుమారు కోటిన్నర పైగా యువతి యువకులు ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో యువతీ యువకులకు ఈ పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం ఒక ప్రణాళిక బద్ధంగా ఉద్యోగ ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. అనేకమంది నిరుద్యోగులు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగి ఉన్నారని లేని వారికి శిక్షణ ఇచ్చి తాను ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు ప్రచారంలో ఉందన్నారు. వివిధ శాఖల్లో ఉన్న ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కూడా ఆయన కోరారు. ప్రభుత్వం నిరుద్యోగ భృతి కల్పించేందుకు కృషి చేయాలని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి అని కూడా ఆయన కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకులతో సదస్సులను ఏర్పాటు చేసి వారిని భరోసా కల్పించేందుకు కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చదువు రాని వాడు ఏ పనినైనా చేసుకొని జీవించే అవకాశం ఉంటుందని కానీ చదువుకున్నవాడు ఉద్యోగం లేదా ఉపాధి లేకపోతే జీవితం అంధకారం అవుతుందని అని తెలిపారు .తల్లిదండ్రులకు భారంగా మారే అవకాశం కూడా ఉంటుందని ప్రతి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కూడా కృషి చేయాలని, ఆయా జిల్లాలో ఉత్పత్తి అవుతున్న ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు శిక్షణ తరగతులు కూడా నిర్వహించాలని కూడా ఆయన కోరారు.

# భూ నష్ట పరిహారం అందజేసిన రెవెన్యూ అధికారి

**కర్నూలు, ప్రతినిధి జూన్26 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు జిల్లా కలెక్టరు భూ నష్ట పరిహారము రూపాయలు సుమారు 67 లక్షల రూపాయలు విడుదలచేసి సదరు భూ నష్ట పరిహారమును కక్షి దారులకు అందజేయవలసిందిగా ఉత్తర్వులు జారి చేసియున్నారు. కావున, వారి ఆదేశముల మేరకు అల్ట్రా మెగా సోలార్ ప్రాజెక్ట్ కొరకు సేకరించిన భుములకి సంభందించిన భూ నష్ట పరిహారమును కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలము శకునాల గ్రామస్తులకు యన్.జి.శ్రీనివాసులు మరియు ఇతర ముగ్గురికి భూ నష్ట పరిహారము కే.సందీప్ కుమార్, రెవెన్యూ డివిజినల్ అధికారి, కర్నూలు అందజేయడము జరిగినది.

# మిడ్తూరు మండల టిడిపి ఎలక్షన్ అబ్జర్వర్ గా లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ,న్యాయవాది జి.నాగముని నియామకం.

**పాములపాడు జూన్ 26 రిపబ్లిక్ న్యూస్:-**



తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి %ఌ% ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్- జి.నాగముని ని మిడ్తూరు మండల ఎలక్షన్ అబ్జర్వర్ గా అధిష్ఠానం నియామకం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి %ఌ% న్యాయవాది - జి.నాగముని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నన్ను మిడ్తూరు మండల ఎలక్షన్ అబ్జర్వర్ గా నియమించడం చాలా సంతోషమన్నారు. నా మీద నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేలు,ఎంపీలు నాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు, వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. నేను అందరూ నాయకులతో, కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఒక్క తెలుగుదేశం పార్టీ ద్వారానే మన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: బంగి శ్రీధర్

**కర్నూలు ప్రతినిధి జూన్ 26 రిపబ్లిక్ న్యూస్**



సచివాలయ ఉద్యోగులకు చేపట్టిన రేషనలైజేషన్ ప్రక్రియ శాస్త్రీయంగా పూర్తయిన తర్వతనే బదిలీలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్ స్పష్టం చేశారు. వివిధ ఫంక్షనరీస్ కు సరైన జాబ్ చార్ట్ లేకపోవడం మరియు పదోన్నతులపై సర్వీస్ రూల్స్ లేకపోవడం వంటి పరిపాలనా లోపాలతో లక్షలాది ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రొబేషన్ డిక్లరేషన్ లో గత ప్రభుత్వ కాలయాపన నుంచి సీపీటీ పరీక్షను రద్దు చేయడం వరకూ సచివాలయ ఉద్యోగులకు అండగ ఉన్నది ఏపీజీఈఏ సంఘమేమని ఆయన తెలిపారు. సుపరిపాలనే ధ్యేయంగా ఉన్న కూటమి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు తగురీతిలో న్యాయం చేయాలని ఆయన కోరారు. కర్నూలు బీక్యాంపు లోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా ప్రకటనలో జిల్లా సెక్రటరీ సురేష్ రెడ్డి, సిటీ సెక్రటరీ చెన్న కృష్ణ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు ఇప్పుడు పట్టణాలకు గ్రామాలకు పాకింది

## :-టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం జూన్ 27(రిపబ్లిక్ న్యూస్):-**




మంత్రాలయం టౌన్ లోని ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీస్ స్టేషన్ నుండి విధులు గుండా ప్రయాణిస్తూ రాఘవేంద్ర స్వామి సర్కిల్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అధికారులు,విద్యార్థులు మరియు సిబ్బంది మరియు అకల్ డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్ రోగులు,అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వలన సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఇది ఆందోళన కలిగించే విషయమని ఒకప్పుడు పెద్దపెద్ద నగరాలకే పరిమితమైన ఈ మాదకద్రవ్యాలు ఇప్పుడు పట్టణాలకు గ్రామాలకు పాకింది. ధూమపానం,మద్యపానం తో సరదాగా మొదలయ్యి ఈ అలవాటు మాదకద్రవ్యాల దాకా విస్తరిస్తుందని దీనిని పూర్తిగా అరికట్టాలి. విద్యార్థులలో అవగాహన పెంచేందుకే ఈ ర్యాలీని చేపట్టామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలి

**కర్నూలు, ప్రతినిధి జూన్26 (రిపబ్లిక్ న్యూస్ )**





డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా చట్టపరమైన అవగాహన కార్యక్రమం.విశ్వ భారతి మెడికల్ కాలేజీ పెంచికలపాడు వారు అంతర్జాతీయ మదకద్రవ్యా దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి (మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన బాధితులకు న్యాయ సేవలు) పథకం, 2015 గురించి వివరించారు. అందరూ ఆలోచించి ఇతరులను ఆలోచింపచేసి మీవంతు సహాయ సహకారాలను అందిస్తూ మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలని, తద్వారా మనదేశ సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. డ్రగ్స్%ఔ% మాదక ద్రవ్యాలు%ఔ% ఈ మాట విననివాళ్లు లేదా ఈ పేరు తెలియనివాళ్లు అరుదు. తమాషాగా మొదలై అది లేకుంటే బ్రతకలేమనేంత బానిసలుగామార్చే శక్తి ఈ మహమ్మారి డ్రగ్స్ కు కలదని తెలిపారు. అనంతరం మెడికల్ కాలేజీ విద్యార్థులకు ర్యాగింగ్ యొక్క దుష్ప్రభావాల గురించి విద్యావ్యవస్థలలో ర్యాగింగ్ దానికి సంబంధించిన శిక్ష లు నిబంధనలు మరియు ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తులపై భారతీయ శిక్షాస్మృతి ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమాన లేదా రెండు విధింపబడతాయని తెలిపారు నేరం యొక్క తీవ్రతను బట్టి శిక్ష పరిణామం మారుతుందని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగ్ లో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన వారికి శిక్ష విధింపబడుతుందని దీనివల్ల విద్యార్థులకు భవిష్యత్తులో సమస్యలు ఏర్పడతాయని తెలియజేశారు. విశ్వభారతి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ వివిధ వయసులవారు, రకరకాల స్థాయిల్లో ఉన్నవారు ఈ మత్తుపదార్థాల బారినపడి అన్ని రకాలుగా పతనమౌతూ, తమ కుటుంబ సభ్యులకు మనోవేదన మిగులుస్తున్నారన్నారు. సైక్రియాటిస్ట్ డాక్టర్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ డ్రగ్స్ మాఫియాలు విద్యాసంస్థల్ని, వాటిలోని విద్యార్థుల్ని లక్ష్యంగా చేసుకొని విచ్చలవిడిగా చెలరేగిపోతున్నయన్నారు . నోడల్ ఆఫీసర్ డాక్టర్ మునీరుద్దీన్ మాట్లాడుతూ డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణా గురించి మరియు మాదకద్రవ్యాల వాడకం వలన వచ్చే దుష్పరిణామాల గురుంచి వివరించి దాని వలన వచ్చే ప్రమాదాల గురుంచి అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాలను వాడటం వలన వారు తనను తానూ అదుపు తప్పి వారందరూ ఆరోగ్యాన్ని చెడకోట్టుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ప్రజా వినియోగ సేవల కోసం ఈ శాశ్వత లోక్ అదాలత్ పనిచేస్తుందని తెలిపారు.న్యాయ సేవా సంస్థల చట్టం 1987 లో పేర్కొన్న 10 సేవలు పై అవగాహన కల్పించారు. అనంతరం ప్యారా లీగల్ వాలంటీర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు ర్యాగింగ్ కు వ్యతిరేకంగా మరియు అంతర్జాతీయ మాదకద్రయ్య వ్యతిరేక దినోత్సవం పై విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు డాక్టర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్‌యూలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**కర్నూలు ప్రతినిధి జూన్ 26 రిపబ్లిక్ న్యూస్**






మాదకద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సులర్ ఆచార్య వి. వెంకట బసవరావు పిలుపునిచ్చారు. వర్సిటీ వి.సి. కాన్ఫరెన్సుహాలులో ఈరోజు జరిగిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మత్తుపదార్థాల కారణంగా యువత నిర్వీర్యమౌతోందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. రకరకాల ఆకర్షణలకులోనై బంగారంలాంటి భవిష్యత్తును నాశనంచేసుకోవద్దని యువతకు ఆయన హితవు పలికారు. రాయలసీమ యూనివర్సిటీ క్యాంపసులో డ్రగ్సుకు స్థానంలేకుండా చూసుకోవలసిన బాధ్యత వర్సిటీ వర్గాలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంతోపాటు తెలిసో తెలియకో వాటికి బానిసలుగా మారినవారికి సరైన చికిత్స అందించడం, సాధారణ స్థితికి చేరుకొనేలా చేయాలన్నారు. నషాముక్త్ భారత్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలకు పిలుపునిచ్చాయని వి.సి. తెలియజేశారు. మాదక ద్రవ్యాల నివారణకు వివిధ సంస్థలు చేస్తున్నకృషి అనన్యసామాన్యమని వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్ కొనియాడారు. బాధ్యత కలిగిన పౌరులుగా మాదకద్రవ్యాలజోలికి పోకుండా ఉండటంతోపాటు వాటి బారిన పడినవారికి పునరావాస కేంద్రాలద్వారా సరైన చికిత్స అందేలా చూడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ్ కుమార్ నాయుడు సూచించారు. దుర్వ్యసనం ఏదైనా ఆర్థికంగా సామాజికంగా దిగజారుస్తుందని వర్సిటీ సిడిసి డీన్ ఆచార్య పి.వి. సుందరానంద్ హెచ్చరించారు. యువజనాభాతో కూడిన భారతదేశ యువత డ్రగ్స్ జోలికి పోకుండా ఉండాలని డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఆర్. భరత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండే విధంగా కృషిచేస్తామని వి.సి. అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

## డి ఎం హెచ్ ఓ డా. ఈ.బి.దేవి హెచ్చరిక

**అనంతపురం హెల్త్ ,జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్ )**



జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసినట్లు రుజువైతే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవనిజిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారిణీ డా.ఈ.బి. దేవి హెచ్చరించారు. గురువారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని తన చాంబర్ లో జిల్లా స్థాయి గర్భస్థ పిండలింగ నిర్ధారణ కమిటీ సమావేశం డిఎంహెచ్ ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ జిల్లాలో జరుగుతున్న భ్రూణహత్యల గురించి ఆరాదీశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ లు ,డయాగ్నొస్టిక్ సెంటర్ లు అనుమతి లేకుండా నడుపుతుంటే వాటిపై ప్రభుత్వ నిబంధన మేరకు చట్టరీత్యాచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగాఎట్టిపరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డి ఎం హెచ్ ఓ స్పష్టం చేశారు. ఇంకా నిర్ధారణకోసం ప్రయత్నించిన లేదా ప్రోత్సహించిన అట్టివారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ పరీక్షల నేరమని ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేసే విధంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా వివిధమాధ్యమాల ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి వాటన్నింటినీ ప్రతినెల సంబంధితఅధికారుల కు ప్రగతి నివేదికలను తీసుకొని సమీక్షించడం జరుగుతున్నదని సమావేశంలో డి ఎం హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణను అరికట్టే క్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ సహకారాలతో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆయా కుటుంబ సభ్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేపట్టరాదని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ద్వారా సందేశాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే అనంతపురం ప్రధాన కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08554- 288234 ఫోన్ నెంబర్ ద్వారా ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వీడియోను రూపొందించి చట్టంపై ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత ఆపరేషన్ వారంలో ఒకటి అలాగే అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్ల తనిఖీ నివేదికలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు కూడా లింగ నిర్ధారణ చట్టం ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమాలు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లుతెలిపారు. అనంతరం 3 అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్లకొత్త రిజిస్ట్రేషన్లు,1 రెన్యువల్, 5 మార్పులు చేర్పులు, ఒక సెంటర్ రద్దు పై తీర్మానించి ఆమోదించారు. ఈ సమావేశంలో. డా.నారాయణస్వామి (పి.ఓ.ఆర్ బి ఎస్ కే ) డా.నివేదిత ( గైనకాలజిస్ట్ ) డా. రవికుమార్, (పీడియా ట్రీసియన్) డా .శ్రావణి (పతాలజిస్ట్,) టీవీ అండ్ ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా . అనుపమ జేమ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్.డి. టి ప్రతినిధి డా. దుర్గేశ్ , ఎన్జీవో హెడ్స్ రామ్మోహన్, ఐసిడిఎస్ ప్రతినిధి సంధ్య, డా. విష్ణుమూర్తి,, డెమో త్యాగరాజు,డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ..- ఎస్సై రమేష్ బాబు

## డ్రగ్స్ లేని సమాజం కోసం కలసికట్టుగా కృషి చేద్దాం- ఎంపీడీవో భాను ప్రసాద్





**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్)జూన్26 :-**రామసముద్రం మండల కేంద్రం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎస్సై రమేష్ గారు మాట్లాడుతూ.. డ్రగ్స్ ను తరిమి కొడదాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందామని, డ్రగ్స్ కేవలం వ్యక్తి ఆరోగ్యాన్నే కాదు,కుటుంబాలను,తద్వారా సమాజ శాంతి భద్రతలను కూడా దెబ్బతీస్తాయని అన్నారు.యువత భవిష్యత్తును నాశనం చేసే ఈ మహమ్మారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్నేహితుల ఒత్తిడికి లోనై తప్పుడు మార్గంలో వెళ్లవద్దని కోరారు. పిల్లలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు కనిపిస్తే వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ,వారి సమస్యలను అర్థం చేసుకోవడం ద్వారా డ్రగ్స్ బారిన పడకుండా కాపాడవచ్చని తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.డ్రగ్స్ వ్యసనాన్ని రూపుమాపడానికి ప్రభుత్వంతో పాటు ప్రజలు,విద్యాసంస్థలు కలిసి పనిచేయాలని ఎంపీడీవో భాను ప్రసాద్ గారు పిలుపునిచ్చారు. డ్రగ్స్ గురించి సమాజంలో అవగాహన పెంచడం ద్వారా దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని అన్నారు. క్రీడలు,పుస్తక పఠనం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా యువత సన్మార్గంలో పయనించవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ మీ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాను ప్రసాద్, ఎమ్మార్వో విఆర్ఓ,ఆర్ ఐ,ఎస్సై రమేష్ బాబు,పాఠశాలలు, విద్యాసంస్థల యాజమాన్యం,మహిళా సంఘాలు, పోలీస్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు విద్యార్థులు అందరూ కలిసి పోలీస్ స్టేషన్ పరిధి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు

# మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

## మహిళలకు వరం - స్త్రీ నిధి రుణం  స్త్రీ నిధి రుణాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలి

## స్త్రీ నిధి రుణాల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, రాప్తాడు జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్ )** మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని స్త్రీ నిధితో జీవన ఉపాధి కల్పనలో ఎంతో ఆర్థిక స్వలంబన జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు వరం, స్త్రీ నిధి రుణమని కూటమి ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ నిధి రుణాలను ప్రతి ఒక్క సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. చెన్నేకొత్తపల్లి మండలకేంద్రంలో స్త్రీ నిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మండలంలోని 198మహిళా స్వయం సహాయక సంఘాలలోని 441మంది సభ్యులకు 4.38కోట్ల స్త్రీనిధి ఋణాలు పంపిణీ చేశారు. మహిళలతో మాట్లాడి రుణాల ద్వారా ఎలా ఉపాధి పొందుతున్నారన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు కనీసం ఇంటి అవసరాలకు కూడా తమ భర్తల మీద ఆధారపడేవారని అయితే ఇప్పుడు వారే ఆర్థిక అభివృద్ధి సాధించి భర్తలు కూడా వారిపై ఆధారపడే స్థాయికి వచ్చారన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఆయన ఆరోజు డ్వాక్రా సంఘాలు తీసుకురావడం వల్లే మహిళలు






స్వయం ఉపాధితోపాటు వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్నారన్నారు. తమ పిల్లలను కూడా ఉన్నత చదువులు చదివించుకుంటున్నారన్నారు. ప్రస్తుతం రుణాలు పొందిన మహిళలు వాటిని ఇంటి అవసరాలకు కాకుండా ఏదైనా వ్యాపారానికి లేదా ఉపాధి పొందే విధంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మీరు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోకపోతే తిరిగి చెల్లించడం కూడా కష్టమవుతుందన్నారు. ప్రతి మహిళ తీసుకున్న రుణానికి క్రమం తప్పకుండా కంతులు చెల్లించాలని సూచించారు. మహిళలకు ఈ ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అందరికీ 15వేల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఈ పథకం ఇంకా ఎవరికైనా రాకపోతే.. అందుకు గల కారణాలు కనుక్కోవాల్సిన బాధ్యత టిడిపి నాయకులు తీసుకోవాలన్నారు. వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూడాలన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. నిన్నటి వరకు నీకు 15 వేలు, 15వేలు అని ఎగతాలి చేసిన వారి నోళ్లు ఇప్పుడు మూసుకుంటున్నాయన్నారు. ఎవరైనా ఇంకా దీని గురించి మాట్లాడితే మహిళలు నిలదీయాలన్నారు. మహిళలు తమ పిల్లల మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలని... వారు చదివే చదువు, వారి ప్రవర్తన, కదలికల గురించి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ చంద్రబాబు లక్ష్యం

## గంజాయి వద్దు - జీవితం ముద్దు  మత్తుకు బానిసలు కాకండి - మీ జీవితాలు పాడు చేసుకోకండి

## యువతకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు







**శ్రీ సత్య సాయి , పుట్టపర్తి,26 ( రిపబ్లిక్ న్యూస్ )** గంజాయి వద్దు .. జీవితమే ముద్దు అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా సత్యసాయి జిల్లా పుట్టపర్తి పోలీసుల ఆధ్వర్యంలో యువత మరియు విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. అంతకు ముందు పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ ఆలయం వద్ద నుంచి సత్యసాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నివారణ , విముక్తి కార్యక్రమంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రత్న, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,పుట్టపర్తి ,కదిరి ఆర్డిఓ లు సువర్ణ , శర్మ తోపాటు జిల్లా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్టాండ్ విద్యాగిరి కలెక్టరేట్ ఎనుముల పల్లిలోని గణేష్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. యువత గంజాయి ,మాదక ద్రవ్యాల మత్తులో పడి విలువైన జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని వారి ప్రవర్తిస్తున్న తీరుపై గమనిస్తూ ఉండాలని యువత తల్లిదండ్రులకు సూచించారు. యువత చెడు మార్గంలో పయనిస్తే ఆ బాధ్యత వారి తల్లిదండ్రులపై పడుతుందని హెచ్చరించారు. పిల్లలు ఏం చేస్తున్నారో గమనించి వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ను మాదకద్రవ్య రహిత కేంద్రంగా మారుస్తున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని సూచించారు. గంజాయి మద్యం వంటి మత్తులో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అందుకు తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. యువతీ, యువకుల ప్రవర్తన పట్ల వారి కుటుంబ సభ్యులు నిత్యం గమనిస్తూ పిల్లల నిత్య జీవితాల్లో గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గంజాయి ,డ్రగ్స్ నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా వాడకంపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపే విధంగా పోలీసులకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చారని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి డ్రగ్స్ బారినపడి అనేక హింసాత్మక ఘటనలు నేరాలు ,రౌడీయిజం ,దౌర్జన్యాలు జరిగాయని గుర్తు చేశారు. గంజాయి డ్రగ్స్ బారిన పడితే ఆ యువత జీవితం పూర్తిగా నాశనం అవుతుందని హితవు పలికారు. మాదకద్రవ్యాలకు ఎవరు బానిసలు కాకుండా దూరంగా ఉండి తమ జీవితాలకు చక్కని బాట వేసుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ ,గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. డ్రగ్స్ ,గంజాయికి ,యువత ఎంతో దూరంగా ఉండాలని సూచించారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత మంచిగా తమ జీవితాలను కొనసాగించాలని కోరారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ, గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలపై పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అసాంఘిక శక్తులపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపుతోందని గుర్తు చేశారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడితే వారి జీవితాలు నేరమయంగా మారి ఆ జీవితాలు పూర్తిగా నాశనం అవుతాయని పేర్కొన్నారు. గంజాయి వద్దు .. జీవితం ముద్దు అని కార్యక్రమంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో కళాశాల్లో యువతకు ,విద్యార్థులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండాలంటే గంజాయి ,డ్రగ్స్ తో పాటు మద్యం వాటికి యువత పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటిని కాపాడుకోవడమే మన లక్ష్యం కావాలి

## ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ గా సాకే హరి ఏకగ్రీవం





**అనంతపురం, కల్చరల్ జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్ )** పేద ప్రజల కల్పతరువు ఆర్డీటిను కాపాడుకోవడమే మన లక్ష్యం కావాలని ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి అన్నారు. గురువారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఆర్డీటి పర్యవేక్షణ జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కుల,ప్రజా సంఘాలు దివ్యాంగులు కలిసి ఆర్డీటి జిల్లా నుండి తరలిపోతే ఎంతో లోటన్న అంశంపై చర్చ నిర్వహించారు. ఇప్పటికే నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల రెండు వందల మంది ప్రత్యక్షంగా లబ్ధి పొందారని లక్ష దాకా గృహాలు నిర్మించుకోగా వ్యవసాయ,ఉపాధి,క్రీడా రంగాలలో ఆర్డీటి చేసిన సేవలు అమోఘమన్నారు. నిరంతరం పేద ప్రజల మన్ననలు పొందుతున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ స్థాపించిన ఆర్డీటికి కేంద్రంలో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కాకుండా అడ్డుకోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వ పరిపాలనకు ప్రత్యామ్నాయంగా విద్య,వైద్య రంగాలలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పేదలకు సాయం చేసిందన్నారు.ఘన చరిత్ర కలిగిన ఆర్డీటిని కాపాడుకోవడానికి కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు.

**ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ గా ఏకగ్రీవంగా సాకే హరి ఎన్నిక**

నూతన కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి జిల్లాల పేద ప్రజలు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ కి ఎప్పుడు రుణ పడి ఉంటారన్నారు. కానరాని దేశాల్లో జన్మించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపూర్ జిల్లా అభివృద్ధి,చైతన్యం,మార్పు కోసం చివరివరకు తపించారని ఆయన ఆశయాలు నెరవేర్చడంలో భాగస్వాములౌదామన్నారు.తక్షణం ఆర్డీటికి కేంద్రం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం పోరాటాలు చేయాలన్నారు. అందులో భాగంగా మొదటి దశగా ఉమ్మడి జిల్లాలోని ఇద్దరు ఎంపీలకు సేవ్ ఆర్డీటి వినతి పత్రాలు అందజేయడానికి ఐక్యం కావాలన్నారు.తర్వాత పలు విధాల రూపాలలో ఆర్డీటి ఎఫ్ సి ఆర్ ఎ జరిగేంతవరకు కలిసికట్టు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు.సమావేశంలో వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు పాల్తూరు ఆనందరాజు,చామలూరు రాజగోపాల్, ఓబులేసు, సుగమంచి శ్రీనివాసులు,చాబాల జగదీష్,మందల రమేష్,బుడగ జంగం అంజి,టి పి రామన్న,మారెన్న, వసంత కుమార్,రాజేష్, రామాంజనేయులు, మిద్దె ఓబులేష్,దండు వారి పల్లి రాజు,రామకృష్ణ,రాకెట్ల సూర్యనారాయణ, నరేంద్ర,లాలెప్ప, అదాం,లక్ష్మయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఓ 67 నేషనల్ హైవేపై

# రోడ్డు దాటాలంటే విద్యార్థుకు భయం



**మంత్రాలయం జూన్27(రిపబ్లిక్ న్యూస్):-**కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులు స్కూలుకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నట్లు ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్ మాట్లాడుతూ హెచ్ఎం నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు స్కూల్ ఆవరణలో రావాలంటే కూడా భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు పాఠశాల నుండి విద్యార్థులు ఇంటికి వెళ్లాలంటే నేషనల్ హైవే రోడ్డు దాటాలి రోడ్డు దాటే క్రమంలో పిల్లలకు ఏమవుతుందో అని భయాందోళన గురవుతున్న తల్లిదండ్రులు రోడ్డు దాటుతున్నప్పుడు వాలంటీర్ను నియమించకుండా పాఠశాల హెచ్ఎం నిర్లక్ష్యం వహిస్తున్నారు పిల్లలకి ఏదైనా జరిగితే హెచ్ఎం దే బాధ్యత ఎంపీపీ స్కూల్ సమస్యలపై ఎన్ని మార్లు విద్యార్థి సంఘాలు స్టేట్మెంట్లు ఇచ్చిన కనీసం పిల్లలకు బాత్రూం వసతి కూడా కల్పించలేద మోమోలతో సరిపెట్టుకుంటూ పాఠశాల సమస్యలను పరిష్కరించలేక ఉన్న ఎంఈఓ మొయినుద్దీన్ ను రాగన్న ను వెంటనే సస్పెండ్ చేయాలని అధికారులకు డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

## ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు

### -కె.సుధారాణిడిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరు



**కర్నూలు ప్రతినిధి జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా బస్ స్టేషన్ ఒక్కొక్క కుర్చీలో ముగ్గురు కూర్చునే వీలున్న, 25 కుర్చీలు (3-సీటర్) కేంద్ర కార్యాలయం ద్వారా మంజూరు కాబడినవి. సాయంత్రం కర్నూలు ఇంచార్జి డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజరు సుధారాణి ఆధ్వర్యంలో, బస్టాండులో ఉన్న సీనియర్ సిటిజెన్ లు, కర్నూలు జిల్లా సి.బెళగల్ వాస్తవ్యులు, టీచర్ శ్రీయుతులు అనుమన్న అలాగే కర్నూలుకు చెందిన వ్యాపార వేత్త సుబ్బారావు చేతుల మీదుగా, వాడుకలోకి తీసుకు రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగము , కర్నూలు జిల్లా బస్టాండులో ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు-2 డిపో మేనేజరు శర్మ కర్నూలు-1 అసిస్టెంట్ మేనేజరు సుబ్రహ్మణ్యం బస్ స్టేషన్ మేనేజరు కాంచన ఇతర ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు..

# ఆర్థిక సాయం అందజేత

### టిడిపి నేత ఓంకార్ రెడ్డి



**అనంతపురం, ఎడ్యుకేషన్ జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్ )** నగరంలోని 42వ డివిజన్ కు చెందిన టిడిపి సానుభూతి పరుడు రవి కుమార్తె సాయి ప్రియ చదువు కోసం ఓంకార్ రెడ్డి పది వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనకు ఆదర్శమని టీడీపీ నేత ఓంకార్ రెడ్డి తెలిపారు. గురువారం అర్బన్ టిడిపి కార్యాలయంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్ చేతులమీదుగా ఓంకార్ రెడ్డి ఈ సాయాన్ని అందించారు. భవిష్యత్తులో చదువుకు సంబంధించి ఎలాంటి సాయం కావాలన్న అందిస్తానని ఓంకార్ రెడ్డి తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదర్శంగా తీసుకుని 42వ డివిజన్ లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఓంకార్ రెడ్డి పేర్కొన్నారు.

## వాల్మీకుల ను ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ

# చేయాలని ఎమార్వో కు వినతి పత్రం







**మంత్రాలయం జూన్27(రిపబ్లిక్ న్యూస్):-**ఆంధ్రప్రదేశ్ బోయ వాల్మీకి సమతి(బివియస్)ఆధ్వర్యంలో వాల్మీకిలను ఎస్టి రిజర్వేషన్ చేయాలనీ కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం స్థానిక మంత్రాలయం లోని బోయ వాల్మీకి సమతి రాఘవేంద్ర స్వామి సర్కిల్ నుంచి వాల్మీకి మహర్షి విగ్రహం కు పూలమాలవేశారు. అనంతరం మంత్రాలయం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు.బోయ వాల్మీకి సమతి రాష్ట్ర అధ్యక్షులు అంజి మాట్లాడుతూ 2019 అసెంబ్లీ ఎన్నికలలో భాగాంగ కర్నూలు కు విచ్చేసినపడు కర్నూలు లోని ఎస్టీబిసి కాలేజ్ గ్రౌండ్ లో వాల్మీకుల బహిరంగ సభలో మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే వాల్మీకుల ను ఎస్టీ రిజర్వేషన్ పునరిదరణ చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని మంత్రాలయం నియోజకవర్గం బోయ వాల్మీకి సమతి కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శులు శేఖర్, మండల అధ్యక్షుడు ఈరన్న, పెద్ద రామన్న,బోయ విజయ్ మరియు మంత్రాలయం నియోజకవర్గ బివియస్ నాయకులు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో పట్టపగలే

# దొంగల వీరవిహారం

**శాంతిపురం(రిపబ్లిక్ కం న్యూస్ జూన్ 26)**చిత్తూరు జిల్లా కుప్పంలో పట్టపగలే మూడు ఇండ్లలో చోరీద్రవిడ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఇంట్లో..ద్రవిడ విశ్వవిద్యాలయ ఉద్యోగి ఇంట్లో..ఉపాధ్యాయుల ఇంట్లో...చోరీలుసుమారుగా రూ.50 లక్షల మేర బంగారు, వెండి ఆభరణాలు, నగదు చోరీకి గురి అయిందని బాధితులు తెలియజేశారు పోలీసులు దొంగలు ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చర్య మొదలుపెట్టారు ఆధారాలు సేకరిస్తున్నారు త్వరలోపోలీసుల విచారణలో వివరాలు తెలియాల్సి ఉంది.





# డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో మార్మోగిన జగ్గయ్యపేట.

**యువత ఆత్మవిశ్వాసంతో సరైన మార్గంలో ఎదగాలి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి.**

**డ్రగ్స్ కి ఎల్లప్పుడూ "నో" చెప్పండి, ఆరోగ్యకరమైన జీవితం వైపు ముందడుగు వేయండి**

**డ్రగ్స్ నిర్మూల అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం.**





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో నిర్వహించిన డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, డి.ఎస్.పి తిలక్, రూరల్ సిఐ, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు) మరియు పోలీసు అధికారులు పాల్గొని చిల్లకల్లు రోడ్డులో గల చత్రపతి శివాజీ విగ్రహం వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ.
యువత భవిష్యత్తు కోసం మనందరం కలిసికట్టుగా పని చేయాలి. డ్రగ్స్ లాంటి వ్యసనాలు యువతను మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తున్నాయి. ఒకసారి ఈ మాదక ద్రవ్యాలకు బానిసైతే, జీవితమే చీకట్లోకి వెళ్ళిపోతుంది. అందుకే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కి చెక్ పెట్టే విధంగా ముందడుగు వేయాలి. కుటుంబాలు, పాఠశాలలు, కళాశాలలు, పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ అందరూ కలిసి నిరంతరం అవగాహన కల్పించాలి. ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకువచ్చింది. కానీ చట్టాల కంటే ముందుగా మన సంస్కారం, మన బాధ్యత కలిసివచ్చినప్పుడు మాత్రమే ఈ ప్రమాదాన్ని నిర్మూలించగలము.
యువత ఆత్మవిశ్వాసంతో, సరైన మార్గంలో ఎదగాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాను. డ్రగ్స్ ఎల్లప్పుడూ 'నో' అని చెప్పండి, ఆరోగ్యకరమైన జీవితం వైపు ముందడుగు వేయండి." ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించి, సమాజాన్ని మేల్కొలిపేలా చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి టీవీ కృష్ణారావు, సీఐ పి వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట ఎస్సై రాజు, వత్సవాయి ఎస్సై ఉమామహేశ్వరరావు, పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్, చిల్లకల్లు ఎస్సై సూర్య శ్రీనివాస్ మున్సిపల్ కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు నాయకులు షేక్ ఖాసిం, షేక్ గౌస్ భాష, గడ్డం హుస్సేన్, మల్లెల కొండయ్య, కర్ల జోజి, యమర్తి బోస్ యాదవ్, దువ్వల రామకృష్ణ, మన్నె నారాయణ, రావూరి విశ్వనాథం, ముత్తినేని అశోక్, బొల్లికృపాటి ప్రసాద్ మరియు %చీజ ,చీజా%, స్కూల్స్, కాలేజీల విద్యార్థిని విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కె యల్ ఫంక్షన్ లో నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొన్న సామినేని వెంకట కృష్ణ ప్రసాద్



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలులోని %KL% ఫంక్షన్ హాల్ నందు పెనుగంచిప్రోలు జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు సుంకర నాగరాజు కుమార్తెల నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన జనసేన పార్టీ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్.ఈ కార్యక్రమంలో జనసేన పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు తునికిపాటి శివ, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, నాయకులు పువ్వుల భరత్ సాయి, తన్నీరు గోపినాథ్, దూడ్ల వినయ్, మేదూరి వెంకటాద్రి(బబ్లు), అభి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నా క్యాంటీన్ నందు అన్న సంతర్పణ ఏర్పాటుచేసిన కుమారులు.

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**






**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన పక్షముడి నాగేశ్వరరావు, జగన్మోహన్రావు, రంగారావులు వారి యొక్క తల్లిదండ్రులు స్వర్గీయ మంగమ్మ వెంకట్రామయ్య జ్ఞాపకార్థం జగ్గయ్యపేట పట్టణంలోని అన్న క్యాంటీన్ కు ఒక రోజు 10 వేల రూపాయలు తో అన్నదానం ఏర్పాటు చేయించారు. ఈ అన్నదానాన్ని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగొల్లు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చినంతనే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం ప్రారంభించడం జరిగిందని అదేవిధంగా మండల కేంద్రంలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆలోచనలు చేస్తున్నారని త్వరలో అవి కార్యరూపం దాలుస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె నారాయణరావు, బొల్లం పురుషోత్తం, కాకనబోయిన పాండు, బొల్లం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మారంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి సీతమ్మ కు నివాళులర్పించిన సామినేని విమలభాను



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్, కొండిన్య గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు రిక్టర్ మారంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి సీతమ్మ దశ-దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను.

## మెప్మా సంస్థ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ లకు ట్యాబ్ ల పంపిణీ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం మెప్మా సంస్థ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ లకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి మాట్లాడుతూ పట్టణంలోని పేదరిక నిర్మూలనకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందుబాటులో చేరవేయడానికి ఈ ట్యాబులు ఉపయోగపడతాయని డిజిటల్ పరిపాలనలో ట్యాబులు కీలక పాత్ర పోషిస్తాయని ఈ ట్యాబులు ద్వారా మహిళా సాధికారత డిజిటల్ లిటరసీ పెరుగుతుందని టెక్నాలజీని అందిపుచ్చుకుంటారని ఆర్పీల దైనందిన కార్యక్రమంలో భాగంగా పని సులభతరం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు, మెప్మా సిబ్బంది, డిజి లక్ష్మీలు, సి ఓ లు వి. నిర్మల కుమారి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## సింధు,శ్రావ్యల ఓణీల వేడుకలో చిన్నారులను దీవించిన శ్రీరాం రాజగోపాల్



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** పెనుగంచిప్రోలు KL ఫంక్షన్ హాల్ నందు పెనుగంచిప్రోలు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు సుంకర నాగరాజు, మహాలక్ష్మి దంపతుల కుమార్తెలు సింధు, శ్రావ్య ల ఓణీల వేడుక మహోత్సవంలో పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి దీవించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య). ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కర్ల వెంకటనారాయణ, పెనుగంచిప్రోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు తునికిపాటి శివ, బాదిశ మేరయ్య, తన్నీరు గోపీనాథ్, దుడ్ల వినయ్, గజ్జి శివ, దుడ్ల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ మెయిన్ రోడ్ పరిసరాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణ పరిధిలో ది.26-06-2025 న మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు ప్రధాన వీధులలో పర్యటించారు. గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డులో ని శివాలయం వరకు జరుగుచున్న మెయిన్ రోడ్డు బ్రషింగ్ ను పరిశీలించి, అనంతరం బిన్ ల వద్ద పేరుకుపోయిన చెత్తను ప్రతిరోజు శుభ్ర%శ% చేయించి సున్నం, బ్లీచింగ్ చల్లించాలని సూచించారు. రోడ్ల పై చెత్త వేయకుండా వ్యాపారస్తులకు నోటీసులు ఇవ్వాలని తెలిపారు. అంతేకాకుండా కాలవల యందు పూడిక తీసిన ప్రదేశాలలో బ్లీచింగ్ చల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుబజారులో చౌకధరలు అమలయ్యేలా చర్యలు

**దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా.**



**విజయవాడ ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** రైతు బజార్లలో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వినియోగదారులకు కూరగాయలు, నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా అధికారులను ఆదేశించారు. నగరంలోని కృష్ణలంక రైతు బజారును గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను నేరుగా వినియోగదారులకు రైతు బజార్ల ద్వారా అమ్మకాలు నిర్వహించి రైతులు, వినియోగదారులకు మేలు జరిగేలా రైతు బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 15 రైతు బజార్లు ఉన్నాయని వీటిలో విజయవాడ నగరంలో తొమ్మిది, రూరల్ లో ఆరు ఉన్నాయన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన ధరలకే రైతు బజార్లలో అమ్మకాలు నిర్వహించేలా ఎస్టేట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్లలో కంటే రైతుబజార్లలోనే తక్కువ ధరకు నాణ్యమైన కూరగాయలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. రైతు బజార్లలో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నోటీసు బోర్డులో నమోదు చేసిన ధరలకు వ్యాపారులు, పొదుపు గ్రూపు మహిళలు, రైతులు కూరగాయలు విక్రయిస్తున్నారో లేదోనని ఆమె పరిశీలించారు. వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఎలక్ట్రానిక్ కాటాల ద్వారానే విక్రయాలు నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అమ్మకందారులకు, వినియోగదారులకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. రైతుబజార్లలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అన్నారు. పరిశీలనలో జాయింట్ కలెక్టర్ వెంట ఎస్టేట్ అధికారి సిహెచ్ జాన్ విక్టర్, రైతుబజార్ సిబ్బంది ఉన్నారు.

## ఓణీలు వేడుక మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం, మాగల్లు గ్రామంలో గ్రామానికి చెందిన గంగిశెట్టి సత్యనారాయణ స్వగృహము నందు వారి కుమార్తె ఓణీలు వేడుక మహోత్సవంలో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి దీవించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).ఈ కార్యక్రమంలో మన్నే కళావతి, తోట నాగమల్లేశ్వరరావు, సూరంపల్లి అప్పారావు, చెరుకుపల్లి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశించిన ఉత్తర్వులు.. తిరుచానూరులో పునర్-ప్రారంబమైన వరాహి అమ్మవారి నవరాత్రులు

**:న్యాయ పోరాటం ఫలించినందుకు సంతోషం వ్యక్తం పరచిన శ్రీ మహారుద్ర వారాహి స్వామీజీలు,**






**తిరుపతి26జూన్ (రిపబ్లిక్ న్యూస్):** తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామపంచాయతీ లో వెలసిన శ్రీ ఆదివారాహి అమ్మవారి దేవాలయం కూల్చివేసిన విషయం అందరికీ విధితమే. కానీ బుధవారం నుంచి శ్రీ ఆదివారాహి ఆషాఢ నవరాత్రులు జరిపించడానికి కాను హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీ ఆదివారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు యధావిధిగా ఎక్కడైతే గుడిని కూల్చివేశారో అక్కడే నవరాత్రులు జరుపుకోవచ్చు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని శ్రీ మహా రుద్ర వారాహి స్వామి తెలియజేశారు. బుధవారం నుంచి ఆదివారాహి ఉత్సవాలు మొదలవుతాయని ఇందుకు తోడ్పడిన హిందూ సంఘాల నాయకులకు, స్వామీజీలకు, పీఠాధిపతులకు మరియు మీడియా సోదరులకు శ్రీ ఆదివారాహి ట్రస్ట్ సభ్యులకు స్వామీజీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అలాగే భక్తులందరూ బుధవారం నుంచి ఆదివారాహి అమ్మవారి నవరాత్రుల్లో భాగం పంచుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ మహా రుద్ర వారాహి స్వామి రిపబ్లిక్ మీడియా తో సంతోషం వెలిబుచ్చారు.వారాహి శక్తి పీఠం (శ్రీశ్రీ మహారుద్ర స్వామి ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త %ఒ% కార్యనిర్వాహకులు (శ్రీ ఆది వారాహి శక్తి టెంపుల్ ట్రస్ట్ వారాహి సేవా సైన్యం ఫౌండేషన్ ట్రస్ట్ వారు నిర్వహించ తలచిన కార్యక్రమం, తిరుచానూరు. పూడి రోడ్డు, రామకృష్ణారెడ్డి నగర్ 4వ లైన్, జరుగును అన్నారు, ఈ ఆషాఢ గుప్త వారాహి నవరాత్రులు ఉత్సవాలు జూన్ 26 న కలశ స్థాపన తో ప్రారంభమై 26 న మొదటి రోజు శ్రీ ఆది వారాహి దేవి పూజ,27న రెండవ రోజు శ్రీ దండిని వారాహి దేవి పూజ,28 వ తేదీ మూడవ రోజు శ్రీ బృహద్ వారాహి దేవి పూజ, 29న నాల్గవ రోజు శ్రీ ఉన్మత్త వారాహి దేవి పూజ,30 న ఐదవ రోజు శ్రీ స్వప్న వారాహి దేవి పూజ, జులై 01న ఆరవ రోజు శ్రీ ధూమ్ర వారాహి దేవి పూజ, జులై 02 న ఏడవ రోజు శ్రీ వజ్ర వారాహి దేవి పూజ, జులై 03న ఎనిమిదవ రోజు శ్రీ స్వచ్ఛ వారాహి దేవి పూజ, 04 న తొమ్మిదవ రోజు శ్రీ కిరాత వారాహి దేవి పూజ, జులై 05 న పదవ రోజు శ్రీ మహా వారాహి దేవి పూజ, కలశ ఉద్వాసన తో ముగుస్తుంది అని అన్నారు, ప్రతిరోజు. ఉదయం అభిషేకం, అలంకరణ, అర్చన, మధ్యాహ్నం: అన్నదానం, సాయంత్రం 6 గం॥లకు అభిషేకం, 7గం॥లకు వారాహి యాగం జరుగుతుంది అంటూ, రాత్రి 8గం॥లకు పంచ హారతులు, నైవేద్యము, 9గం॥ లకు శ్రీ వారాహి అమ్మవారికి నృత్య అర్చన, ప్రసాద వితరణ, 10గం॥లకు మంగళ హారతి ఉంటుంది అని అన్నారు, ఆర్థిక/ ఆరోగ్య/శత్రు/భూసంబంధ ఇత్యాది .సమస్యల నివృత్తికి గాను ప్రత్యేకంగా ఈ ఆషాఢ నవరాత్రులలో ప్రతి రోజు నిర్వహించబడుచున్న "ఆది వారాహి యాగం" నందు పాల్గొన దలచిన భక్తులు ముందుగానే వారి వివరాలను నమోదు చేసుకొనవలసినదిగా మనవి చేసుకుంటున్నట్లు తెలిపారు.

## అంతర్జాతీయ యాంటీ నార్కోటిక్ డే "గంజాయి వద్దు బ్రో "





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం "అంతర్జాతీయ యాంటీ నార్కోటిక్ డే" సందర్భాన్ని పురస్కరించుకుని పోలీసు శాఖ వారు ఏర్పాటు చేసినటు వంటి కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులతో కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న హాలు దగ్గర నుండి గాంధీ సెంటర్ వరకు "గంజాయి వద్దు బ్రో " అనే నినాదంతో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. నందిగామ గాంధీ సెంటర్ నందు విద్యార్థిని విద్యార్థులు తో కలిసి మానవహారం నిర్వహించారు.

## హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందించిన జిఎంఆర్ ఫౌండేషన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ మున్సిపాలిటీ 8వార్డ్ లోని నెహ్రూ నగర్ హనుమాన్ఆలయపునర్నిర్మాణానికి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ దృష్టికి ఆలయ కమిటీ సభ్యులు తీసుకురాగా ఆయనిర్మాణానికి 51,000/- రూపాయల చెక్కును ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ టీమ్ సభ్యులు రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతీ,నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్,నారాయణఖేడ్ 4వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, 8వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుకారాం, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి,పరశురాం రెడ్డి,శ్రీనివాస్ సాగర్,అభి పవర్,ఆలయ కమిటీ సభ్యులు మాసాని అంజయ్య,బుగుడాల రాములు,బుర్నపూర్ అంజన్న,కిరణ్,కిషన్, మల్లన్న,నారాయణ, హనుమాన్లు,నారాయణ, సాయిలు,వెంకన్న,పండరి, అంజయ్య, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు బాబాలను నమ్మకుండా చైతన్యంగా ఉండాలి

### నిందితునిపై ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందుకేసు నమోదు

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):**



ఇచోడా సీఐ బండారి రాజు తెలిపిన వివరాలప్రకారం ఇచ్చోడ మండలం కోకస్మన్నూరు గ్రామానికి చెందిన నిందితుడు షేక్ అహ్మద్ తండి షేక్ గుల్వీర్, ప్రజల వద్ద తాయెత్తులు కడుతూ వ్యాధులు రోగాలు నయం చేస్తానంటూ బురిడీ కొట్టిస్తున్న సందర్భంలో ఇచోడ పోలీసులు నిందితునిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి అనారోగ్య సమస్యలకైనా ప్రభుత్వ ప్రైవేటు రంగ వైద్యులనుసంప్రదించాలని బాబాలను నమ్మడంతోఎలాంటి ఉపయోగం ఉండదని తెలిపారు. మంత్ర తంత్రాలతో వ్యాధులు నయం కావనేవిషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి బాబాలు మరే ఏగ్రామంలో అయినా ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలిసిన యెడల జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని వారిపై తగుచర్యలను తీసుకుంటుందని తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి







**తాండూరు 26జూన్ (రిపబ్లిక్ న్యూస్)** విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పాలని తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం తాండూర్ సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఇందిరా చౌరస్తా వరకు విద్యార్థుల యువతులతో కలిసి డ్రక్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఫ్లక్ కార్డులు ప్రదర్శన చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి, పట్టణ సిఐ సంతోష్ కుమార్ హాజరయ్యారు. అలాగే విద్యార్థులచే డ్రక్స్ రహిత సమాజంపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి డ్రక్స్ దూరంగా ఉండాలని డ్రగ్స్ ఏ రూపంలో ఉన్న దానిని దూరంగా ఉంచాలని అన్నారు. డ్రగ్స్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. విద్యార్థులు యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషిచేసి తాండూరు నీ డ్రగ్స్ రహిత నిర్మాణానికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జయప్రసాద్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులున్నారు

## కోరుట్లలో రోడ్లపై గుంతల పూడ్చివేత

### - కొనసాగుతున్న ప్రభుత్వ మున్సిపల్ 100రోజుల కార్యాచరణ





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 26( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పట్టణాల్లో నిర్వహిస్తున్న100 రోజుల కార్యక్రమం కోరుట్ల పట్టణంలో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పటిష్టంగా అమలుపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో రోడ్లపై ఉన్న ఉన్న గుంతలను భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చివేశారు. 100రోజుల కార్యక్రమ కార్యచరణలో భాగంగా మున్సిపల్ ఆధ్వ ర్యంలో పట్టణంలో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ట్యాంక్ వాటర్ శాంపిల్ ల ను సేకరించి, క్లోరినేషన్ టెస్ట్ చేశారు. పలువార్డులలో డ్రైనేజీల్లో కూరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పర్యావరణ అధికారి మహేష్, మెప్మా సిబ్బంది మరియు జవాన్ తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీ సోయం.బాపూరావు



**ఆదిలాబాద్ 26 జూన్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :**గత కొన్ని రోజుల క్రితం గాదిగూడ మండలంలోని కుండి పిప్పిరి గ్రామంలో పిడుగుపాటుకు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ సోయం. బాపురావు పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం పిడుగు పడి నలుగురు మృతి చెందాగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి నూతన వస్త్రాలను అందించి ఆర్థికసహాయం అందజేశారు. మాజీ ఎంపీ వెంట ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చేర్మెన్ సేద్మకి ఆనంద్ రావు,ఝరి రాయి సెంటర్ సార్ మేడి మందడి దౌలత రావు, ఉప సార్ మేడి పూసం బాధిరావు, సోయం మారుతీ,ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి, పొన్న మాజీ ఎం.పి.టీ.సి బగునురే. మాధవ్ పటేల్, బోథ్ నియోజవర్గ మైనారిటీ సెల్ చేర్మెన్ ముస్తఫా, మాజీ సర్పంచ్ మహేబూబ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మజీద్ ఖాన్, పూర్క. జంగుబాపు, చౌహన్. కిషన్ పటేల్,పోతన్న సార్, రమేష్ బత్తుల, చెట్లేపెల్లి అనిల్, పోతన్న, తదితరులు ఉన్నారు.

## ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీ

### - జగిత్యాల జిల్లా కేంద్రంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్)**

ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బానిసై, తమ బతుకులు బుగ్గి పాలు చేసుకోకూడదని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలో విద్యార్థులందరికీ మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలను సంబంధిత అధికారులచే వివరించామని కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని అన్ని హై స్కూల్, ఇంటర్, డిగ్రీ కళాశాలలో తమ పోలీస్ శాఖ సిబ్బందితో అవగాహన సదస్సులు నిర్వహించి,విద్యార్థులు, యువకులు డ్రగ్స్, గంజాయి సేవించకుండా అవగాహన కల్పించామని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేలా ప్రయత్నించాలని కోరారు. అనంతరం మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలను తరిమికొట్టేందుకు అందరం తమంతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## మెడికల్ కాలేజ్ నిర్వహణ పై అధ్యయనం.

### రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా. అజయ్ కుమార్ - తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఎంసీహెచ్, నర్సింగ్ కాలేజీల పరిశీలన

### ఆసుపత్రిల్లో మరిన్ని సదుపాయాల కోసం కృషి -విలేకరుల తో రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా. అజయ్ కుమార్








**తాండూరు, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కొత్త మెడికల్ కాలేజ్ ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సాధిస్తూ చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా. అజయ్ కుమార్ విలేకరులతో పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా లో ఏర్పాటు చేయబోయే మెడికల్ కాలేజ్ నిర్వహణ పై వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, తాండూరులో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజీని, మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలను వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా. అజయ్ కుమార్ పరిశీలించి అధ్యయనం చేశారు. ఆసుపత్రిలో ఉన్న వసతులను వైద్య అధికారులతో కలిసి పరిశీలించి ఆరా తీశారు.

అలగే తాండూరు పట్టణంలో నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీని సందర్శించారు. మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలలో కావలసిన మౌళిక సదుపాయాలు, ఏర్పాట్లను అధికారులతో వైద్యులతో అడిగి తెలుసుకుని వివరాలను నమోదు చేసుకున్నారు.

అనంతరం విలేకరులతో కమీషనర్ డా. అజయ్ కుమార్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ఏర్పాటులో భాగంగా ఎన్ఎంసీ(జాతీయ వైద్య కమిషన్) పర్యటనను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో లోని ఆసుపత్రులను పరిశీలించి అధ్యాయనం జరిగిందన్నారు. జిల్లాలో 50 మందితో మెడికల్ కాలేజీని ప్రారంభించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా కాలేజీలో, ఆసుపత్రులలో కావాల్సిన మౌళిక సదుపాయాలను గుర్తించేందుకు పరిశీలించడం జరిగిందని వివరించారు. ఈ నివేధికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారులు, వైద్యులు, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హెూటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పై మున్సిపల్ అధికారుల దాడులు

### వంట గదిని పరిశీలించిన అధికారులు బయటపడ్డ కుళ్ళిన పదార్థాలు, శుభ్రం లేని వంటగది

### అధికారులకు హెూటల్ నిర్వాహకులకు మధ్య వాగ్వివాదం










**తాండూరు,26 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**

తాండూరు మున్సిపల్ అధికారులు పట్టణ మున్సిపల్ పరిధిలోని పలు హెూటల్ ల పై దాడులు నిర్వహించారు. వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకుని తాండూర్ పారిశుద్ధ్య విభాగం ఇస్పెక్టర్ ఉమేష్ కుమార్, జవాన్లు, సిబ్బందితో కలిసి గురువారం హెూటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీలు నిర్వహించారు. హెూటలలో ఉన్న వంటగదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు వాడే పదార్థాలను కూడా పరిశీలించారు ఈ మేరకు కల్తీ నూనెతో తినుబండాలను తయారు చేస్తున్నట్లు, అలాగే కుళ్ళిన ఆహార పదార్థాలు ఈ తనిఖీలో బయటపడ్డాయి. వంటగది అపరిశుభ్రంగా ఉండడం పై అధికారులు నిర్వాహకులను హెచ్చరించారు. మరోవైపు కొన్ని హెూటల్లలో అధికారులకు హెూటల్ నిర్వాహకుల మధ్య మాటల యుద్ధం నెలకొంది మున్సిపల్ పరిపాలన సక్రమంగా లేదని ఇరువురు మధ్యన ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పట్టణంలోని సోహైల్ హెూటల్, ఆల్ ఫూర్ ఖాన్ హెూటల్, దర్బార్ హెూటల్, స్పైసి హెూటల్, తదితర వాటిపై దాడులు చేశారు. కల్తీ నూనెతో తయారు చేస్తున్న తినుబండారాలను, వస్తువులను గుర్తించి స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన తినుబండరాలు, అందించాలని సూచించారు. కల్తీ లేని వాటిని ఉపయోగించాలని కల్తీ వాటితో ఆహార పదార్థాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ

నంద్యాల క్రైం, జూన్ 26, (రిపబ్లిక్ న్యూస్): అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ఎస్.పి.జి. గ్రౌండ్ నుండి మున్సిపల్ ఆఫీస్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ నందు సుమారుగా 1000 పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ “మాదకద్రవ్యాల వినియోగం అనేది సమాజాన్ని శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నాశనం చేస్తుంది. ముఖ్యంగా యువత దిశ తప్పే ప్రమాదం ఉంది. ఈ సమస్యను ఎదుర్కోవడం కోసం సమిష్టిగా కార్యాచరణ అవసరం” అని అన్నారు. మాదకద్రవ్యాల నివారణకు పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈగల్ టీం ఏర్పాటు చేయడమైనది, ఈ బృందం డ్రగ్ ముఠాలకు వ్యతిరేకంగా నిరంతరం నిఘా కొనసాగిస్తుంది, డ్రగ్స్ ఎవరు అమ్ముతున్నారు ఎవరు కొంటున్నారు అన్ని వివరాలు సేకరిస్తుంది. ఇప్పటివరకు 37 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నాము, 47 మంది ముద్దాయిలను రిమాండ్ కు పంపాము, మాదకద్రవ్యాలను అమ్మినవారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించడంతోపాటు,డ్రగ్స్ తీవ్రతను బట్టి వారి ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుంది. ఆపరేషన్ గరుడలో భాగంగా,ఎన్ఫోర్స్మెంట్ విభాగాలైన విజిలెన్స్, ఈగల్, డ్రగ్ కంట్రోల్తోపాటు పోలీసులు




బృందాలుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా అన్ని మెడికల్ షాపులు, ఏజెన్సీల్లో తనిఖీలు చేసి పది మెడికల్ షాపులపై కేసు నమోదు చేయడం జరిగింది. డిజిపి ఆదేశాల మేరకు రీ విజిట్ ప్రోగ్రాం లో భాగంగా జిల్లాలోని రౌడీ షీటర్లు, అనుమానితుల కదలికలపై నిఘా ఉంచడమైనది. జిల్లాలో గంజాయి సేవించే ప్రాంతాలను పోలీసులచే గుర్తించి ప్రజల సహకారంతో క్లీన్ అప్ డ్రైవ్ లో భాగంగా తొలగించడం జరిగింది. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో డ్రగ్స్ నివారణకు జిల్లాలో 180 కి పైగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగింది, జిల్లా వ్యాప్తంగా 208 అవగాహనా సదస్సు లను ఏర్పాటు చేసినాము. కొద్ధి రోజుల క్రితం డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ లోని గంజాయి కేసులో న్యాయస్థానం నలుగురికి 5 సంవత్సరంల కఠినకారాగార శిక్ష తో పాటు 25 వేల జరిమానా విధించడం అయినది. అక్రమ మాదకద్రవ్యాల సమాచారంను 1972 టోల్ ఫ్రీ



హెల్ప్లైన్ నంబర్ ద్వారా తెలియజేయవచ్చు సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. డ్రగ్స్ కు బలైన వారిని పునరావాస కేంద్రాల ద్వారా మళ్లీ సక్రమ జీవితానికి తీసుకురావడంపై దృష్టి పెట్టాలి. డ్రగ్స్ వినియోగం యువతను భౌతికంగా, మానసికంగా దెబ్బతీస్తోంది. వారు నశించటం కేవలం వ్యక్తిగత బాధే కాదు, సమాజానికే ప్రమాదం. ఇది ఒక్క పోలీసు శాఖ కాదు, సమాజం మొత్తం పోరాడవలసిన సమస్య. ప్రతి ఒక్కరూ ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ రాముడు, జిల్లా వైద్యశాఖ అధికారి వెంకటరమణ, ఉమెన్ అండ్ చైల్డ్ డైరెక్టర్ లీలావతి, పట్టణంలోని వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులు ఔత్సాహకులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులతో

# కొణిదెల గ్రామంలో త్రాగునీటి ట్యాంకు నిర్మాణం

**కొణిదెల గ్రామంలో రూ. 50 లక్షల తో 90 వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన**
**నిర్మాణం పనులను నాణ్యతతో నాలుగు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నందికొట్కూరు..జూన్..26(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో... ప్రజల యొక్క అవసరాలు, ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా పథకాలను అమలుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు.గురువారం నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సొంత నిధులు రూ.50 లక్షలతో 90వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి సంబంధించి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎంపీ శబరి, నందికొట్కూరు రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు జయ సూర్య, అరవ శ్రీధర్, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొని భూమిపూజ మరియు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.. గ్రామానికి అవసరమైన 90 వేల లీటర్ల తాగునీటి ట్యాంకుకు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమానికి మీ అందరితో కలిసి పాల్గొనడం చాలా సంతోషం. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రిలు చక్కటి ప్రణాళికలతో గ్రామస్థాయి వరకు పథకాలను అమలు చేసేలా అనునిత్యం పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది కాలంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మన జిల్లాలో చేసుకున్నాం. ప్రజల యొక్క జీవన ప్రమాణాలు పెరగాలి, ఉపాధి పెరగాలి, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, గ్రామాలు ఎప్పుడూ కళకళలాడుతూ ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మనము వస్తువులను సమకూర్చుకోవడం ఒక ఎత్తు అయితే, సొంత నిధులతో గ్రామ అవసరాలకు, ప్రజల అవసరాలకు ఇవ్వాలంటే చాలా పెద్ద గొప్ప మనసు ఉండాలి. ఉపముఖ్యమంత్రి వర్యులు తన ఇంటి పేరు ఉన్న గ్రామానికి పెద్ద మనసుతో స్వయంగా తన పేషీ నుంచి ఈ గ్రామంలో 90 వేల లీటర్ల తాగు ట్యాంక్ నిర్మించడానికి సొంత నిధులు కలెక్టర్ గారికి పంపడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిపాలనపరమైన అనుమతులు ఇచ్చాం, టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేసి ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ద్వారా పనిని ప్రారంభించడం జరిగింది. పనిని చాలా నాణ్యతగా చేయాలి, ఇది ఒక మోడల్ గా అందరికీ చూపించాలనీ ఉప ముఖ్యమంత్రి వర్యులు సూచించారని కలెక్టర్ తెలిపారు. నాలుగు నెలల్లో పని పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీకి సూచించామన్నారు. పని పూర్తయి ప్రారంభోత్సవ సమయంలో ఉపముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా గ్రామస్తులకు అందించే విధంగా కార్యక్రమానికి ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. మన జిల్లాలో గత ఏడాది 489 గ్రామాల్లో ఒకేసారి గ్రామ సభలు చేసుకుని రూ..85 కోట్ల ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూబిఎం రోడ్లు పూర్తి చేసుకున్నాం. ఈ సంవత్సరం కూడా సుమారు 100 కోట్ల రూపాయలతో రహదారి కనెక్టివిటీ లేని గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తూ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళుతున్నాం. రూ.10 కోట్ల ఖర్చుతో ఎక్కడెక్కడ గుంతలు ఉన్నాయో వాటిని కూడా పూడ్చడం జరిగింది. మనం అమరావతికి కనెక్ట్ కావడానికి చాలా చక్కటి 340 సి జాతీయ రహదారి ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కడా లేని విధంగా జిల్లాలో దాదాపు 9 జాతీయ రహదారులు ఉన్నాయి. ఇందులో పాతవి నాలుగు, కొత్తగా ఐదు జాతీయ రహదారులు వస్తున్నాయి. గృహ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎస్సీ, బీసీలకు 50 వేల రూపాయలు, ఎస్టీలకు 75 వేల రూపాయలు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందిస్తోంది. గృహ నిర్మాణాలు ఇంకను పూర్తి చేసుకొని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీ శబరి మాట్లాడుతూ గత ఐదు ఏళ్లలో మన ఊరు, మన నియోజకవర్గం ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో మీ అందరికీ తెలుసు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఎప్పుడో ఎన్నికల ముందు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కొణిదల గ్రామానికి వచ్చి ఇక్కడి చెట్టు కింద కూర్చొని గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. తన మాట ప్రకారం సొంత నిధులు రూ.50 లక్షలు గ్రామానికి ఇచ్చారు. రాజకీయాలలో ప్రజా సమస్యలపై స్పందించే ఇలాంటి నాయకులు కావాలి. ప్రజాసేవ చేసే నాయకులు మనకు ఎంతో ముఖ్యం. ఉప ముఖ్యమంత్రి గారు పంపిన నిధులను గ్రామానికి అవసరమైన విధంగా సరైన పనిని కలెక్టర్ గారు మంజూరు చేసినందుకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఇంకను గ్రామానికి అవసరమైన పనులను ప్రణాళిక మేరకు పూర్తి చేసుకునేలా ముందుకు వెళుతున్నామని ఎంపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా గతంలో గ్రామానికి విచ్చేసిన సందర్భాన్ని గుర్తు చేయడం జరిగింది. ఇందుకు స్పందించిన ఉపముఖ్యమంత్రి గ్రామ మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయాలని తన అధికారులను ఆదేశించారు. అలాగే ఆనాడు తాను ఇచ్చిన మాట మేరకు గ్రామంలో 90 వేల లీటర్ల సామర్థ్యం గల తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను వెంటనే జిల్లా కలెక్టర్ గారికి అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఇందుకు గ్రామ ప్రజలందరి తరపున ఉపముఖ్యమంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర సమస్యలపై కూడా ప్రాధాన్యత పరంగా పూర్తి చేసుకునేలా ముందుకు వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అందరికీ అందజేయడం జరుగుతుంది. ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు ఇవ్వడం కూడా జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ... కొణిదల గ్రామంలో ఉపముఖ్యమంత్రి గారి సొంత నిధులతో చేపట్టిన 90 వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ భూమి పూజ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఏదైనా మాట ఇస్తే ఉప ముఖ్యమంత్రి దాన్ని నిలబెట్టుకుంటారు. కేవలం డబ్బులు ఇవ్వడమే కాదు ఆ పనిని నాణ్యతగా పూర్తి చేసేంతవరకు పర్యవేక్షణ చేస్తారు. గ్రామీణాభివృద్ధిలో గతంలో ఎవ్వరు చేయని విధంగా గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఈ కొణిదల గ్రామానికి వచ్చి.. తన ఇంటిపేరు ఉన్న గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించడానికి సొంత నిధులు రూ.50 లక్షలు ఇవ్వడం ఆయనకు ఉన్న గొప్ప మనసుకు ఉదాహరణ. సాయం చేయడంలో ఆయనకు ఎంతో ఆనందం ఉంది అలాంటివారు చాలా అరుదుగా ఉంటారని, ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.









## మురుగుకాల్వపై కూర్చోని భాధితుల వినతులు తీసుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి..





**నంద్యాల.. జూన్..26(రిపబ్లిక్ న్యూస్)**సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భాధితుల కోసం ఏకంగా రోడ్డు ప్రక్కన ఉన్న మురుగు కాల్వపై కూర్చోని వారి భాధలు విని భాధితుల నుంచి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతులు స్వీకరించారు.గురువారం సాయంత్రం నంద్యాల టెక్కె భారతమాత మందిరం రోడ్డులోని విహెచ్ పి కార్యాలయం ముందు రోడ్డు ప్రక్కన మురుగుకాల్వపై ఉన్న బండపై కూర్చోని ఆళ్లగడ్డ, పాణ్యం, శ్రీశైలం, నంద్యాల నియోజకవర్గాల నుంచి తన కోసం వచ్చిన వారి నుంచి వినతి పత్రాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకొని కొన్ని వినతుల వారికి సంబంధించిన అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కారం చూపారు. మరికొన్ని వినతులు సంబంధిత అధికారులకు పంపి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కొందరు ఎంపీ లెటర్ కావాలని కోరగా పి ఎ గణేష్ ద్వారా లెటర్లు ఇచ్చే ఏర్పాట్లు చేశారు.
ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రోడ్డు ప్రక్కన మురుగు కాల్వపై కూర్చోని వినతులు తీసుకుంటుండగా రోడ్డు వెంట వెళ్లేవారు ఆగి ఎంపీ శబరిని చూసి ఆచ్చర్యం వ్యక్తం చేయగా, మరి కొందరు ఎంపీ బైరెడ్డి శబరితో ఫోటోలకు పోటీపడ్డారు.

## ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే

## ప్రకియను సక్రమంగా చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అనంతపురం, శింగనమల జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్ )**65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను సక్రమంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం గార్లదిన్నె మండల కేంద్రంలోని ఎఫ్.పి షాప్ ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారురాలి ఇంటి వద్దకే వెళ్లి జెసి రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి 30వ తేదీలోపల 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం లోకాయుక్త కు సంబంధించి భూమి సమస్యపై ఉన్న ఒక కేసును విచారించారు. అనంతరం గార్లదిన్నె హౌసింగ్ లేఔట్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, ఎఫ్.పి షాప్ డీలర్ రాధ, తదితరులు పాల్గొన్నారు.

## మాది మంచి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటా,

# మీ అభివృద్ధి నిధుల కొరత లేదు..

**మీరు విభిన్న ప్రతిభావంతులు, ఎవరికీ తక్కువ కాదు.**

**రాష్టంలోనే మొట్టమొదటి దివ్యాంగుల ప్రత్యేక క్యాంప్ నంద్యాలలోనే**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దివ్యాంగులకు మేలుచేస్తా.**

**దివ్యాంగుల, వృద్ధుల ప్రత్యేక శిభిరంకు విశేష స్పందన**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల జూన్..26 (రిపబ్లిక్ న్యూస్)**
సమాజంలో అందరికి సమానంగా గౌరవంగా, ధైర్యంగా దివ్యాంగులు ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నాయని, ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని, మీరు విభిన్న ప్రతిభా వంతులు ఎవరికీ తక్కువ కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో జిల్లాలోని దివ్యాంగులకు మేలు చేస్తానని, రాష్టంలోనే మొట్టమొదటి దివ్యాంగులు, వృద్ధుల ప్రత్యేక శిభిరాలు నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించి, వారికి అవసరమైన పరికరాలు కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని మాది మంచి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన %ూణ×ూ% పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%ూూ×వీజూ%) సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక దివ్యాంగుల, వృద్ధుల శిబిరంను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో, యువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు తాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ ప్రత్యేక దివ్యాంగుల, వృద్ధుల శిబిరాలు మంజూరు చేయించడం జరిగిందని, గత వైసీపీ ఐదేళ్ళ పాలనలో దివ్యాంగులను పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలోనే దివ్యాంగులకు మూడు వేల పెన్షన్ ఆరువేల రూపాయలు చేసి ఆధుకున్నారని అన్నారు. అర్హులు ఈ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.ఈ శిబిరాలు నంద్యాల జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రాల్లో నిర్వహించి, అర్హులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి %ూణ×ూ% పథకం ద్వారా ఉచితంగా సహాయ పరికరాలు బ్యాటరీ ఆధారిత మోటారు ట్రై సైకిల్, చేతితో నడిపే ట్రై సైకిల్, వీల్ చైర్, హియరింగ్ ఎయిడ్స్, వాకింగ్ స్టిక్స్, కృతిమ అవయవాలు అందజేయడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహాయ, సహకారం నంద్యాల పార్లమెంట్ ప్రజలపై ఉందని వారి ప్రోత్సాహంతో జిల్లా ప్రజలకు మేలు చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ ఎ డి ఎ పాతిమా, సూపరెంటెండెంట్ సాల్మన్, నంద్యాల ఎం పి డి ఓ సుగుణ శ్రీ, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, నంద్యాల డివిజన్ వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్. జి. రవికృష్ణ, అధ్యక్షులు ఎం పి వి రమణయ్య, వికలాంగుల ఉద్యోగ సంఘం నాయకులు చంద్రశేఖర్, జపారుద్దిన్, డి ఆర్ డబ్ల్యు ఎ అధ్యక్షులు డి పి మస్తాన్, సుబ్బారావు, తదితర దివ్యాంగ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. నంద్యాల, గోస్పాడు మండలాలతో పాటు, నంద్యాల పట్టణంలోని వందలాది మంది దివ్యాంగులు, వృద్ధులు ఈ శిబిరంలో పాల్గొని వారికి అవసరమైన పరికరాల కోసం దరఖాస్తులు అందించారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సీ క్యాడేట్స్ 25 మంది విద్యార్థులు వృద్ధులు, దివ్యాంగులకు సేవలందించారు.







# డ్రగ్స్ రహిత జిల్లా కొరకు కృషి చేద్దాం...

## యువతను కాపాడుకుందాం..జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

## డ్రగ్స్ సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చు..జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా










**నంద్యాల..జూన్..26 (రిపబ్లిక్ న్యూస్)**
డ్రగ్స్ రహిత జిల్లా కొరకు పాటుపడి యువతను కాపాడుకునేలా అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు.
గురువారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్పీజీ మైదానంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో మాదకద్రవ్యాలు ఉండకూడదనే నేపథ్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో స్థాయిలో మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఏ వ్యక్తి అయినా చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు బానిసైతే తన ఎదుగుదలకు తానే అడ్డుకట్టు వేసుకోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ బంధాలకు దూరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించడానికి ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసైతే అతనిని వివరాలు బహిర్గతం చేయకుండా చికిత్స ఇవ్వడం జరుగుతుందన్నారు. భారతదేశ అభివృద్ధిలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న పిల్లలు టైర్ పంక్చర్ పేస్ట్, కాఫ్ సిరప్ ద్వారా మత్తుకు చేరువవుతున్నారన్నారు. అదే విధంగా యువత ఫోన్స్, ట్యాబ్స్ కు అలవాటు పడి చెడు అలవాట్లుకు బానిసవుతున్నారన్నారు. పెద్దలు చెప్పిన మాటలు విని సమాజానికి ఉపయోపడే పనులు చేసేలా చూడాలన్నారు. అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శించాలన్నారు. అదే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ... మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూడా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరి సహకారంతో 39 కేజీల గంజాయి సీజ్ చేయడంతో పాటు 53 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.అంతకుముందు రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి తనయుడు ఫయాజ్, ఎక్సైజ్ ఎస్పీ, జిల్లా వైద్యాధికారి, రీహాబిలిటేషన్ సెంటరు డాక్టర్లు పాల్గొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేశారు. అదే విధంగా విద్యార్థినిలు కూడా పాల్గొని మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎస్పీజీ మైదానం నుండి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా బహిరంగ ర్యాలీని కలెక్టర్, ఎస్పీలు జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ ఎస్పిజి మైదానం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు వెళ్లి తిరిగి ఎస్పీజీ మైదానం చేరుకుంది. అక్కడే మానవహారాన్ని నిర్వహించి పాల్గొన్న అందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఐసిడిఎస్ పిడి లీలావతి, మున్సిపల్ కమీషనర్ శేషన్న, పోలీస్ శాఖ డిఎస్పీలు, ఎస్సైలు, వివిధ శాఖల అధికారులు, ఎన్సిసి, కళాశాల, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిద్దుదాం...

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ ,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

**జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం.**

**డ్రగ్స్ వద్దు బ్రో ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన.కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపియస్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు . పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి**

**రాజ్ విహార్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ. డ్రగ్స్ వద్దు.జీవితమే ముద్దు అనే బ్రౌచర్స్ ను ఆవిష్కరణ చేసిన డిఐజి , కలెక్టర్, ఎస్పీ.**

**ర్యాలీలో ప్లకార్డులతో అవగాహన కల్పించిన పోలీసులు, విద్యార్థులు.**








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 26)**
గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, నగర మేయర్ బి.వై.రామయ్య, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.
కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపియస్ మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాలలో మాదకద్రవ్యాల నియంత్రణకు పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. బంగారు భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండటంవల్ల ఒత్తిడి లాంటి పరిస్థితులు ఉండేవి కాదని, ప్రస్తుతం చిన్న కుటుంబాల వల్ల, తల్లిదండ్రులు ఉద్యోగాలు చేయడం వల్ల, ఒంటరి తనంతో మానవ సంబంధాలు దెబ్బ తిని, యువత ఇలాంటి అలవాట్లకు లోను అవుతున్నారని తెలిపారు. మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు దృఢంగా ఉంటే ఇలాంటి అలవాట్లకు ఆస్కారం ఉండదని డిఐజీ అభిప్రాయపడ్డారు.1960లో రాష్ట్రంలో గంజాయి సాగు మొదలైందని, విశాఖపట్నం, గోదావరి ప్రాంతాల్లో శిలోన్ నుంచి వచ్చిన తమిళ కార్మికులు వారి వెంట తెచ్చుకున్న గంజాయి విత్తనాల తో ఈ సాగు మొదలైందని డీఐజీ తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వము మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని డీఐజీ వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .
1989 నుండి న్ 26 వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలు నాశనం అవుతున్నాయని, ఇలాంటి డ్రగ్స్ మహమ్మారిని నాశనం చేయకపోతే, మానవాళి మొత్తం నాశనం అయిపోతుందన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ రహిత సమాజాన్ని రూపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయన్నారు.. డ్రగ్స్ వాడకం వల్ల తాత్కాలిక ఆనందం మాత్రమే లభిస్తుందని, ఒత్తిడి వల్లో లేక ఆనందం లభిస్తుందనో డ్రగ్స్ వాడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత డ్రగ్స్ వాడకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.. గతంలో చదువుతో పాటు మనసుకు ఉల్లాసం కలిగేలా ఆటలు, సంగీతం ఇలాంటి ఏదో ఒక వ్యాపకం ఉండేదని, ప్రస్తుతం అలాంటివి లేకుండా చదువు మాత్రమే ఉండడం వల్ల విద్యార్థులు ఒత్తిడి కిలోన ఇలాంటి అలవాట్లకు లోనవుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు కల్చరల్ యాక్టివిటీస్ లో కానీ క్రీడల లాంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తే దురలవాట్లకు లోను కాకుండా ఉంటారని కలెక్టర్ సూచించారు.
రాష్ట్ర ప్రభుత్వము మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.. ఇందులో భాగంగా మాదకద్రవ్యాలను నియంత్రించడం, ప్రజల్లో అవగాహన తీసుకురావడం,మాదకద్రవ్యాలు సేవించే వారికి రిహాబిలిటేషన్, చికిత్స అందించడం కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ప్రతి నెలా మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.. ప్రతి పాఠశాలలోనూ, కళాశాలలోనూ విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ, శాశ్వతంగా బోర్డులను ఏర్పాటు చేసి ప్రతిజ్ఞను రాయించడం జరుగుతోందన్నారు.మత్తు పదార్థాలు సరఫరా వినియోగంపై నిఘా ఉంచడం జరుగుతోందన్నారు ఎక్కడైనా మత్తుపదార్థాల సాగు, వినియోగం లాంటివి తెలిసినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.మత్తు పదార్థాల బారిన పడకుండా, మంచి నడవడికను అలవర్చుకోవాలని కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులు యువతకు సూచించారు మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ కోరారు.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ.
మాదకద్రవ్యాల వ్యసనాన్ని మొగ్గలోనే త్రుంచి వేయాలని సూచించారు. యువత మరియు కాలేజీ విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా ,కళాశాల, పాఠశాలలలో ఎవరైనా యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ విషయంలో ఎవరికీ భయపడవలసిన అవసరం లేదని తెలిపారు. సమాచారం అందించిన వారికి రివార్డులు కూడా అందజేస్తామన్నారు.
ఎక్కడైనా డ్రగ్స్ కలిగి ఉన్నా, సరఫరా చేస్తున్నా, సేవించిన వారి పై (ఎన్ డి పి ఎస్) యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలుంటాయన్నారు. 6 నెలల వరకు బెయిల్ కూడా రాదన్నారు. యువత డ్రగ్స్ మత్తులో పడితే దొంగతనాలు చేస్తారన్నారు. పెద్ద పెద్ద నేరాలు కూడా చేస్తారన్నారు. డ్రగ్స్ అలవాటు పడిన వారికి రిహాబిలిటేషన్ సెంటర్ లో అన్ని సౌకర్యాలు కల్పించి కౌన్సిలింగ్ చేసి వారిని మాదక ద్రవ్యాల వినియోగం నుండి బయటకు తీసుకుని వచ్చి ఆరోగ్యవంతులను చేస్తామని తెలియజేశారు.
సమావేశాన్ని ఉద్దేశించి కేర్ కమిటీ సభ్యుడు రాజేంద్రప్రసాద్ , స్ఫూర్తి రిహాబిలిటేషన్ శివ శంకర్ , సైకియాట్రి స్ట్ డాక్టర్ చైతన్య కుమార్, విద్యార్థినులు జయశ్రీ , సాహితీ , నయోమిక లు మాదకద్రవ్యాల వినియోగం వాటి వలన జరిగే నష్టాల గురించి వివరించారు.
డ్రగ్స్ కు అలవాటుపడి, వ్యసనంగా మారిన వారికి కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఓపి 30 లో హెల్త్ పరంగా ట్రీట్ మెంట్ చేసి, కౌన్సిలింగ్ చేసి బాగు చేస్తారని సైక్రియాటిక్ డాక్టర్ చైతన్య కుమార్ తెలిపారు.
అనంతరం డ్రగ్స్ వద్దు. జీవితం ముద్దు అనే బ్రౌచర్స్ ను డిఐజి , కలెక్టర్, ఎస్పీలు ఆవిష్కరించారు.
మాదక ద్రవ్య రహితంగా మార్చడానికి కృషి చేస్తానని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.
తొలుత కర్నూలు రాజ్ విహార్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , డి ఐ జి కోయ ప్రవీణ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఎస్పీ విక్రాంత్ పాటిల్ , కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు మేయర్ బి వై రామయ్య ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.
కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు,అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ రామకృష్ణారెడ్డి, ఈగల్ టీమ్ ఎస్ఐ సుజన్ కుమార్, ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఐసిడిఎస్ పిడి నిర్మల, మెప్మా పిడి నాగశివ లీల, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, డిఈఓ శామ్యూల్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి







**అవుకు జూన్ 26 రిపబ్లిక్ న్యూస్**
అవుకు మండల కోనాపురంమెట్ట వద్ద కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల మేరకు తెల్లపురి గ్రామానికి చెందిన కాటం నాగేంద్ర రెడ్డి సొంత పని నిమిత్తం అవుకు టౌన్ కు వచ్చి పని చూసుకొని తిరిగి తన స్వగ్రామం కు వెళ్తుండగా కోనాపురం మెట్టా దగ్గరలో బనగానపల్లె నుండి అవుకు వైపు అతివేగంగా అజాగ్రత్త నిర్లక్ష్యంగా కారు నడుపుతూ వస్తున్నాడంతో కోనాపురం మెట్ట సమీపంలో కారు వేగాన్ని నియంత్రించక పోవడంతో ఎదురుగా వస్తున్న మోటార్ బైకే ను కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన కాటం నాగేంద్ర రెడ్డి స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మృతుడి కుమారుడు నాగార్జున రెడ్డి ఫిర్యాదు మేరకు అవుకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు

# మసీదుపురంలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**మహానంది, జూన్ 26, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన మునగాల రామసుబ్బారెడ్డి (53) గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గ్రామంలోని చర్చి నుంచి అయ్యలూరు వెళ్లే మార్గంలో ఉన్న బావిలో రామ సుబ్బారెడ్డి మృతదేహాన్ని చూసిన గ్రామ తలారి, గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రామసుబ్బారెడ్డి మృతి విషయం తెలుసుకున్న మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన రామ సుబ్బారెడ్డి భార్య తులశమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# మహానందిలో ట్రాన్స్ ఫోర్ట్ ఆర్ జే సీ పూజలు



**మహానంది, జూన్ 26, (రిపబ్లిక్ న్యూస్):**
మహానందీశ్వర స్వామి సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ రీజినల్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ బసిరెడ్డి గురువారం పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవారి దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఇన్ ఛార్జ్ సూపరింటెండెంట్ పి. సుబ్బారెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం అలంకార మండపంలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టండి.

**చట్టాలను సమర్థవంతంగా అమలు చేయండి.**

**బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దండి.**

**బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి బాల్యానికి భరోసా కల్పిద్దాం.**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన పై ప్రత్యేక దృష్టి పెట్టి బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.
బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై గురువారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు రూపొందించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 18 సంవత్సరాల లోపు బాలలతో పనిచేయించే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని, గుర్తించిన బాలలను బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక బృందాల దాడులతో బాల కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి పొందిన చిన్నారులకు మంచి భవిష్యత్తును కల్పించేందుకు విద్యావకాశాలు కల్పించాలని, అదే విధంగా నైపుణ్య కోర్సుల ద్వారా మంచి కెరీర్‌ను అందించేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు దాడులను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాడులలో గుర్తించిన బాల కార్మికులకు వృత్తి విద్యాకోర్సులు, వొకేషనల్ కోర్సులలో చేర్పించి వారికి ఆసరా కల్పించాలన్నారు. పి4లో వారి తల్లిదండ్రుల బంగారు కుటుంబాలకు యజమానులు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాసవి మహిళా మండలి స్వచ్ఛంద సంస్థలో నైపుణ్య శిక్షణ, వొకేషనల్ ఇంటర్‌మీడియట్ కోర్సులలో ఉచిత విద్యను అందించి శిక్షణ అందించాలని సూచించారు. ఈనెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఫ్యాన్ ఇండియా చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్‌లో గుర్తించిన 13 మంది అడల్ట్స్ అండ్ లేబర్‌కు కనీస వేతనాలు చెల్లింపుతో పాటు బాలకార్మిక వ్యతిరేక చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలలు మరియు కౌమారదశ కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) 1986 చట్టాన్ని పటిష్టంగా జిల్లాలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ, చైల్డ్‌లైన్, స్వచ్ఛంద సంస్థల సభ్యుల కమిటీ బాల కార్మికులను గుర్తించాలన్నారు. కౌమార దశలో గుర్తించిన బాలకార్మికులకు ఆసక్తి గల చేతి వృత్తిలో శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటే భవిష్యత్‌లో జీవనోపాధి కల్పించిన వారవుతామన్నారు. బాల కార్మిక చట్టాలపై ప్రజలలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించిననాడే బాల కార్మిక వ్యవస్థను సమూలంగా రూపు మాపగలుగుతామన్నారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలను చైతన్య వంతులను చేసి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం, డిప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్ సిహెచ్ ఆషారాణి, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టర్స్ డి. రామచంద్రరావు, డిప్యూటి డియంఅండ్ హెచ్‌వో డా. జె. ఇందుమతి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేట్ జి. మహేశ్వరరావు, వాసవ్య మహిళ మండలి అధ్యక్షురాలు డా. బి. కీర్తి, ఫారం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవరమేష్, దిశ స్టేషన్‌ఆఫీసర్ కె. వాసవి, కమిటీ సభ్యులు ఉన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ జన్మదిన వేడుకలు





**అనంతపురం, జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్ )**నగరంలో ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి (కేకేసి) యం.యం.డి ఇమామ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ శుభ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఆయనను సత్కరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక యం.యం.డి.ఏ. కార్యాలయంలో, జీసస్ నగర్, భాగ్యనగర్ లో మిత్రుల సమక్షంలో యం.యం.డి ఇమామ్ కేక్ కట్ చేశారు. అనంతరం కమలానగర్ లోని మహిళా నిరాశ్రయుల ఆశ్రమం నందు ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎం భాష ఆధ్వర్యంలో మహిళలకు బ్రెడ్లు, ఫలహారములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజున కమలానగర్ మహిళా నిరాశ్రయుల ఆశ్రమంలో, మిత్రుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను ఒక నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిని, తన స్వచ్ఛంద సంస్థ యం.యం.డి.ఏ. ద్వారా మానవతా దృక్పథంతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వారి పరిస్థితులు తెలిసిన వాడిని ప్రజల ఆశీస్సులు, పెద్దల దీవెనలు తనకు ఉండటంతోనే అంచెలంచెలుగా ఎదుగుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో రాష్ట్ర కార్యదర్శి గా నియామకం కావడం జరిగిందన్నారు. ఏ స్థాయిలో ఉన్నా తన శక్తి మేరకు నిస్సహాయ స్థితిలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలుస్తానన్నారు. తన మీద ప్రేమతో, అభిమానంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సోషల్ మీడియా వేదికగా వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళలు, విద్యార్థి సంఘాలు, మిత్రులు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీస్సులు అందజేయడం పై యం.యం.డి.ఇమామ్ ఆనందం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.యం.డి.ఏ నాయకులు రఫీ, బాబా, మహబూబ్ భాష, బషీర్ అహ్మద్, షరీఫ్, భాష, సుబహాన్, రమేష్, వహీద్, శర్మాస్ వలి, సోము, భాష, మొహిద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల విక్రేతలూ.. ఖబడ్దార్!

**- ఉపేక్షించేది లేదు.. ఉక్కుపాదం మోపుతాం**

**- డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమితరిమి కొడతాం**

**- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి డ్రగ్స్‌ను సమాజం నుంచి దూరం చేయడం ముఖ్యం**

**- మెగా వాకథాన్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
ఎక్కడైనా మాదకద్రవ్యాల ఆనవాళ్లు కనిపిస్తే ఉపేక్షించేది లేదని, చట్టాలు గట్టిగా ఉన్నాయని. డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి దూరం చేసే వరకు నిద్రపోమని, విక్రేతలూ ఖబడ్దార్ అంటూ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గట్టిగా హెచ్చరించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం నుంచి ఎంజీ రోడ్డులో మెగా వాకథాన్ జరిగింది. ప్రజలకు డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన పెంపొందించి, మాదకద్రవ్య రహిత జిల్లా, రాష్ట్రం, దేశం లక్ష్యంగా నిర్వహించిన ఈ వాకథాన్‌లో వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా నినదించారు. యువతా మేలుకో. మత్తు మానుకో అంటూ నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లా మొత్తం ఏకమై డ్రగ్స్‌పై పోరాటం చేస్తోందని. డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమితరిమి కొడతామని పేర్కొన్నారు. విషం తీసుకుంటే ఒకేసారి ప్రాణం పోతుందని. అదే మాదక ద్రవ్యాలు అయితే వాటిని తీసుకున్న మనిషిని, ఆ కుటుంబాన్ని నాశనంచేస్తుందని, చివరకు సమాజానికి కీడు జరుగుతుందని వివరించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి డ్రగ్స్‌ను సమాజం నుంచి దూరం చేయడం ముఖ్యమన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఇందుకు ఈగల్ క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమిస్తున్నామని వివరించారు. మీ చుట్టుపక్కల ఎక్కడైనా డ్రగ్స్ విక్రమిస్తున్నా, తీసుకుంటున్నా సమీప పోలీస్ స్టేషన్ లేదా సచివాలయంలో సమాచారం అందించాలని, ఈగల్ టోల్‌ఫ్రీ నంబరు 1972 కూడా అందుబాటులో ఉందని తెలిపారు. కౌన్సెలింగ్ సేవలతో పాటు డీ అడిక్షన్ సెంటర్ కూడా సేవలందిస్తున్నట్లు వివరించారు.

**విష వలయంలో చిక్కుకోవద్దు.. భవిష్యత్తు అంధకారమవుతుంది: సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు**

యువత డ్రగ్స్ విష వలయంలో చిక్కుకోవద్దని, మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారమవుతుందని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. డ్రగ్స్ రహిత జిల్లా, రాష్ట్రం కోసం ఈ మెగా వాకథాన్ తొలి అడుగని, చేయిచేయి కలిపి సమష్టి భాగస్వామ్యంతో డ్రగ్స్ భూతాన్ని తరిమికొడదామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతోందని.. పిట్ ఎన్‌డీపీఎస్ చట్టాన్ని సైతం ప్రయోగించడం జరుగుతోందన్నారు. ఈ చట్టం కింద 11 మందికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఇప్పటికే అయిదుగిరిపై ఈ చట్టాన్ని ప్రయోగించినట్లు వివరించారు. ఈ చట్టం ద్వారా విచారణ లేకుండా దాదాపు ఏడాదిపాటు జైలుపాలయ్యే పరిస్థితి ఉంటుందని, చాలా కఠినంగా వ్యవహరిస్తున్నామనే సందేశాన్ని అసాంఘిక శక్తులకు చెప్పేందుకు ఈ వాకథాన్ నిర్వహించినట్లు తెలిపారు. మాదక ద్రవ్య రహిత సమాజం లక్ష్యంగా శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని, చివరి కేజీ గంజాయిని సైతం నిర్మూలించే వరకు నిద్రపోమని సీపీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**ఇది ప్రతి ఒక్కరి సమస్య: శాసన సభ్యులు గద్దె రామ్మోహన్**

డ్రగ్స్ మహమ్మారి అనేది ప్రతిఒక్కరి సమస్య అని. దీన్ని సమాజం నుంచి దూరం చేసేందుకు సమష్టి కృషి అవసరమని విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజలందరినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని. మాదకద్రవ్యాలతో మనిషి నిర్వీర్యమవడంతో పాటు సమాజంపైనా ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల యెడల జాగ్రత్తగా వ్యవహరించాలని, డ్రగ్స్ దుష్పరిణామాలను వివరించి చెప్పాలని, డ్రగ్స్‌పై పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా నేను సైతం నా జీవితంలో ఎప్పుడూ మాదక ద్రవ్యాలు వాడనని. నేను, నా సమాజాన్ని మాదక ద్రవ్యాల నుంచి రక్షించేందుకు, మాదక ద్రవ్యాలను దూరం చేయడంపై దృష్టిపెడతానంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీలు కేజీవీ సరిత, ఏబీటీఎస్ ఉదయరాణి, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ, ఏసీపీ కె.దామోదర్ రావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఎన్‌ఎస్‌ఎస్ సమ్వయకర్త డా. కొల్లేటి రమేష్, వివిధ కళాశాలల ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# మహిళలకు చీరల పంపిణీ

**నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ డా.ఎస్ .నిర్మలమురళి**



**అనంతపురం, జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్ )**
ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్.జి.హేమలత, నర్సింగ్ సూపరింటెంట్ నాగమణి ఆధ్వర్యంలో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డా. ఎస్ .నిర్మలమురళి గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటరీ వర్కర్స్ యాభై మూడు మంది మహిళలకు పదిహేను వేల రూపాయలతో చీర, జాకెట్, తాంబూలం, పసుపు, కుంకుమ, గాజులు, పూలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆషాడమాసం సందర్భంగా వారాహి అమ్మవారి నవరాత్రులు ప్రారంభం. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు ముఖ్యంగా ఆషాడ మాసంలో ప్రత్యేక శుభ కార్యక్రమాలు, పూజలు, విశేష కార్యక్రమాల్లోనూ పాల్గొంటారన్నారు కాబట్టి బాధ్యతగా ఇవాళ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశామన్నారు. శానిటరీ కార్మికుల వల్లనే ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంటుందని గుర్తు చేశారు. ఇలాంటి వారికి వీలున్న ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ట్రస్ట్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నూర్ శానిటేషన్ మేనేజర్ గారు, రాము, మునీశ్వర్ శానిటేషన్ సూపర్వైజర్, సానిటరీ వర్కర్స్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.







# మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా చట్ట రీత్యా నేరం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. మాదకద్రవ్యాలు అమ్మిన,అక్రమ రవాణా చేసిన పది సంవత్సరాల జైలు శిక్ష -జిల్లా ఎస్పీ.జగదీష్.**




**అనంతపురం, జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్ )**
నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణ తో ముందుకు వేళ్ళని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల గ్రౌండు నందు రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి వైస్ చైర్మన్ వెంకటశివుడు యాదవ్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలసిఅంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నివారణ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణ తో ముందుకు వేళ్ళని జిల్లా కలెక్టర్ యువతకు సూచించారు. రాష్ట్రంలో గత ఒక సంవత్సరం కాలం నుండి మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రభుత్వం చిత్త శుద్ధితో చర్యలు చేపట్టడం జరిగిందని, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పై అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఇన్ఫోర్స్మెంటు కు ఉన్నటువంటి వివిధ అంశాలపై తెలియజేయడం జరిగిందని, లీగల్ అథారిటీ సంస్థ మెడికల్, పోలీస్, ఎక్సైజ్ శాఖల ద్వారా జిల్లాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతపురం జిల్లాలో ఒక చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరిని వదిలిపెట్టేది లేదని క్షమాభిక్షం వంటివి కూడా ఉండమన్నారు. ఈ విషయంలో చాలా గట్టిగా ఉంటామని ఎవరిని కూడా వదిలిపెట్టం జరగదని తెలిపారు. ఇది చాలా పెద్ద సమస్యగా మారిందని, పంజాబ్, మెట్రోపాలిసిటీ లో కూడా ఇది ఒక సమస్యగా మారిందని తెలిపారు. మేము చిన్నప్పుడు అమ్మగారు పాలు తీసుకురామంటే 20 నిమిషాలు నడిచి వెళ్లి 20 నిమిషాలు తిరిగి ర్ రావడం జరిగిందని, ఇప్పుడైతే హోమ్ డెలివరీ ద్వారా పాలు ఇంటికి వద్దకే వస్తున్నాయని, పిల్లలు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమయంలో పిల్లలు ఏమి చేస్తున్నారని తల్లిదండ్రులు పట్టించుకోకుండా తల్లిదండ్రులు డబ్బు సంపాదనలోనూ పేరు ప్రతిష్టలు సంపాదించు కోవడంలో బిజీగా ఉన్నారని తెలిపారు. యువత సమయాన్ని వృథా చేసుకోకుండా వివిధ రకాల క్రీడల లో పాల్గొనాలన్న ఆసక్తిని పెంచుకోవలన్నారు. యువత మాదకద్రవ్యాలు ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి వైస్ చైర్మన్ వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరం కాలంలోనే మాదకద్రవ్యాలు పై కఠినమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం మాదక ద్రవ్యల పై ఈగల్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని వీరు అనునిత్యం గమనిస్తూ ఉంటారని తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ బారినపడి చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయని, ఆర్థికంగా వెనకబడడం జరుగుతున్నదని తెలిపారు. కొంతమంది యువత తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి జీవితం నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము మాదకద్రవ్యాలు నియంత్రించడానికి గత సంవత్సర కాలం నుండి గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ మండల పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా తదితర విషయాలు మీకు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని అన్నారు. తల్లిదండ్రులు వ్యయ ప్రయాసలకు గురై పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఉద్దేశంతో మీకు ఉన్నత చదువులు చదివించేందుకు స్కూల్లో కాలేజీలకు పంపుతున్నారని తెలిపారు. మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, నిల్వ ఉంచిన, రవాణా చేసిన నేరంగా పరిగణించబడుతుందని దీనికి పది సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి యన్. రాజశేఖర్ మాట్లాడుతూ



**డ్రగ్స్ వ్యసనం వ్యతిరేకంగా ప్రత్యేక విభాగం:**
ఈగల్ (ఎలైట్ యాంటీ -నార్కోటిక్స్ అండ్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్ మెంట్) డిపార్ట్మెంట్ అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు వినియోగాన్ని నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన విభాగం. ఈ విభాగం మాదక ద్రవ్యాల వాడకాన్ని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు, గూఢచారీ సేకరణ, సోదాలు, అరెస్టులు వంటి చర్యలు తీసుకుంటుందన్నారు. ఉచిత సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ – 1972: ప్రజలు ఎవరైనా గంజా, డ్రగ్స్ సంబంధిత సమాచారం, ఫిర్యాదు లేదా సమాచారం ఇవ్వాలనుకుంటే వెంటనే 1972 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. వారి గుర్తింపును గోప్యంగా ఉంచుతూ తక్షణమే చర్యలు తీసుకోబడతాయిని తెలిపారు. అంతకు జిల్లా కలెక్టర్, ఎస్పీ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా చట్ట రీత్యా నేరం అంశంపై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కేంద్రం లోని , ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, డాక్టర్లు వరదరాజులు,విశ్వనాద్, బృంద, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎ డి, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు,మెడికల్,వివిధ శాఖల అధికారులు, పిడిలు, పిఈటిలు, తదితరులు ప్లకార్డులు, స్లొగన్స్ తో ర్యాలీలో పాల్గొన్నారు.






# 9 ఏళ్లలో నేనే సీఎం

## సంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి పట్టణంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవిపై సంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంకో 9 ఏళ్లలో తాను కూడా సీఎం అవ్వడానికి ట్రై చేస్తానని అభిప్రాయపడ్డారు. ఈ మూడేళ్లు రేవంత్ రెడ్డియే సీఎంగా ఉంటారని వ్యాఖ్యానించారు. దీని తర్వాత వచ్చే ఐదేళ్లు కూడా రేవంతే ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రయత్నిస్తున్నాడని చెప్పారు. కాబట్టి తాను 9 ఏళ్లలో సీఎం కావడానికి ట్రై చేస్తానని చెప్పారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

## -నారాయణ్ ఖేడ్ డీఎస్పీ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో మాదక ద్రవ్యాల దినోత్సవ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని నారాయణ్ ఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి సూచించారు. నారాయణ్ ఖేడ్ పట్టణంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్స్ డేలో ఆయన గురువారం పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. డ్రగ్స్ రవాణా, మత్తు పదార్థాలు సేవిస్తున్న వారి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908కి కాల్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో యువత మత్తు పదార్థాలు బానిస కాకూడదని హెచ్చరించారు.

# మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కు భద్రత పెంపు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**
మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కు భద్రత పెంచాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవలే రఘునందన్రావుకు మావోయిస్టుల నుంచి చంపేస్తామంటూ బెదిరింపు కాల్ వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన పోలీసు శాఖ మెదక్ ఎంపీకి భద్రత అవసరమని నిర్ధారణకు వచ్చింది. ఇకపై ఆయన పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

# ఈ నెల 28న సంగారెడ్డిలో జాబ్ మేళా




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి లోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈనెల 28వ తేదీన ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి అనిల్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఫ్లిప్ కార్ట్, పుష్కల్ ఆగ్రోటెక్ లో ఎగ్జిక్యూటివ్ గా పని చేసేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 18 నుంచి 35 సంవత్సరం లోపల వయసు ఉండి పదవ తరగతి పైన ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.

## నారాయణఖేడ్ జాతీయ రహదారిపై నాసిరకం పనులు

# వాహదారులు అనేక ఇబ్బందులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోనారాయణఖేడ్ మీదుగా బీదర్, జహీరాబాద్ వైపు వెళ్తున్న జాతీయ రహదారి పనులను కాంట్రాక్టర్ నాసిరకంగా చేపట్టడంతో వాహదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని పిప్రి వద్ద రహదారిపై నాణ్యమైన మట్టి కాకుండా నల్లమట్టి వేయడం వల్ల బుధవారం రాత్రి కురిసిన చిరుజల్లులకే బురదమయంగా మారడంతో వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా వెళ్తున్న రోడ్డుపై వాహనం జారి పడిపోతున్నారు. భారీ వర్షాలు కురిస్తే ఇక అంతే సంగతి అని వాపోతున్నారు.

# సంగారెడ్డిజిల్లా లో 1, 47, 290 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో రైతుల నుంచి 1, 47, 290 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల పరిశీలిన వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. విద్యాశాఖతో సంబంధం చేసుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని పేర్కొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉండాలని ప్రతిజ్ఞ కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి ఐబి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన కలెక్టర్ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా కలెక్టరేట్ నుండి ఐబి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉండాలని ప్రతిజ్ఞ చేయించరు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వెయ్యాలన్నారు.

# కంది జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోకంది జాతీయ రహదారిపై రోడ్డు దాటుతూ యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన వినోద్ కుమార్ (23) జాతీయ రహదారి దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ కైతలాపూర్ ఎల్లమ్మ అమ్మవారి 5వ కళ్యాణ మహోత్సవానికి నీలం మధు ముదిరాజ్ ను ఆహ్వానించిన కురుమ సంఘం సభ్యులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం చిట్కుల్ క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలను, నాయకులను, కార్యకర్తలను కలిసి పలు విషయాలపై చర్చించాను మరియు పలువురు పలు శుభకార్యక్రమాలకు నీలం మధును ఆహ్వానించారు, కలిసిన వారిలో సంగారెడ్డి నియోజకవర్గం సంగారెడ్డి పట్టణంలో తేదీ 29/06/2025 నాడు సంగారెడ్డి జిల్లా కుమ్మర్ల (శాలివాహన) సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల జాతర మహోత్సవానికి ఆహ్వానించిన కురుమ సంఘం సభ్యులు,కూకట్ పల్లి నియోజకవర్గం %KPHB% కాలనీలో 29/06/2025 నాడు కొలుముల సంతోష్ కుమార్ గారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కైతలాపూర్ ఎల్లమ్మ అమ్మవారి 5వ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించడం జరిగింది, పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ సుల్తాన్పూర్ గ్రామంలో మన్నే శివ గారి నూతన షాప్ ఓపెనింగ్ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది.

# చిత్తూర్ పాఠశాల విద్యార్థుల యాంటీ డ్రగ్ ర్యాలీ,









**చిత్తూర్ టౌన్ జూన్ 26 ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఈ రోజు ప్రపంచ మూదకద్రవ్యల వేతీరేక దినోత్సవం సందర్భంగా చిత్తూర్ పట్టణం,గ్రీంపేట నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు, పట్టణ గ్రేంపేట సర్కల్ నుండి పాత కలెక్టర్ ఆఫీస్ సరెకిల్ వరకు మూదకద్రవ్యలని యువత వెతిరేకించాలని సంతోషమైన జీవితం గడపాలని నినాదాలు చేస్తూ నగర వీధులలో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులతో బాటు, DDAC ( డిస్ట్రిక్ట్ డీఆడిక్షన్ సెంటర్), మరియు %PASS%(పీపుల్స్ యాక్షన్ ఫర్ సోషల్ సర్వీజ్ ) సంస్థ ప్రతినిధులు నగరపాలక వున్నత పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు,స్థానిక గాంధీ సర్కిల్ వద్ద నిర్వహించిన స్టాల్ నందు, పట్టణ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు పాల్గొన్నారు!

# 24 వ తానా కాన్ఫరెన్స్ ఉత్సవాలకు, వాషింగ్టన్ డి.సి విమానాశ్రయానికి చేరుకున్న

## ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్)** వాషింగ్టన్ డీసీ విమానాశ్రయానికి చేరుకున్న తంగిరాల సౌమ్య కి ఘన స్వాగతం పలికిన తెలుగు ఎన్నారైలు. విమానాశ్రయంలో నందిగామ నియోజకవర్గ ఎన్నారైల ఘన స్వాగతంతో నెలకొన్న పండుగ వాతావరణం.ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే తానా ఉత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారు నిర్వహిస్తున్న 24 వ తానా కాన్ఫరెన్స్ ఉత్సవాలు, 8వ NATS సంబరాలకు విచ్చేయడం, ప్రవాసాంధుల ఘన స్వాగతాలను అందుకోవటం హర్షదాయకంగా ఉందని తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ కార్యక్రమంలో తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన, తాన వైస్ ప్రెసిడెంట్ క్యాపిటల్ సతీష్ చింతా,కోమటి రంజిత్, యశ్ బొడ్లూరి, భాను మాగులూరి, హనుమంతు కూచి, సీతారం, సుబ్బారావు చల్ల, కోమటి దీపు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం

## ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, 50,000/-జరిమాన



**నంద్యాల క్రైం, జూన్ 26, (రిపబ్లిక్ న్యూస్):**
ఫిర్యాదుదారి లక్ష్మీ కళ్యాణి మాల గుడిసె రుద్రేశ్, తమ్ముడపల్లె గ్రామం, బనగానపల్లె మండలానికి చెందిన వ్యక్తిపై 22.10.2020న ఉదయం 10 గంటలకు బనగానపల్లె మండలం తమ్ముడపళ్ళ గ్రామంలోని సుంకులమ్మ ఆలయ సమీపంలో ఫిర్యాదు కూతురు ఆడుకుంటూ ఉండగా ముద్దాయి అయిన మాల గుడేసే రుద్రేశ్ అత్యాచారం చేశాడని తెలిసి, ఫిర్యాది ముద్దాయి పై ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి ఎస్ఐ డి మహేష్ కుమార్ ఎఫ్ఐఆర్ నమోదు నమోదు చెయ్యడం జరిగింది. అప్పటి సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్స్ అయిన నరసింహారెడ్డి ఎస్డిపిఓ, డోన్ కేసు ను అన్నీ కోణాల్లో క్షుణ్ణముగా దర్యాప్తు చేసి, ముద్దాయి అయిన మాల గుడేసే రుద్రేశ్ ను అరెస్ట్ చేసి, రిమాండ్ పంపగా, తదనంతరం అప్పటి సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ వై. శ్రీనివాసరెడ్డి దర్యాప్తు కొనసాగించగా, 09.01.2021వ తేదీన కోర్ట్ నందు మొత్తముగా 24 మంది సాక్షులతో చార్జి షీట్ ఫైల్ చెయ్యడం జరిగింది. సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా డోన్ డి.ఎస్.పి పి. శ్రీనివాస్ గా పర్యవేక్షణలో బనగానపల్లె టౌన్ ఇన్స్పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో బనగానపల్లె పోలీసు వారు సరైన సాక్షాదారాలను కోర్టుకు సమర్పించగా సదరు కేసుకు సంబందించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోక్సో కోర్టు శ్రీనివాసులు వాదనలు వినిపించగా గౌరవ జిల్లా, సెషన్స్ జడ్జి ఫోక్సో కోర్ట్ కర్నూల్ వారు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 50,000/- రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు వెలువరించటమైనది. క్రమము తప్పకుండా సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్, ద్వారా హాజరు పరచేలా చేసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన కె. ప్రవీణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన బి. దుగ్గి రెడ్డి, బనగానపల్లె కోర్ట్ ఏఎస్ఐ జె.సుబ్బారెడ్డిను, గౌరవ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ప్రత్యేకముగా అభినందించారు.

# కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధిపై సమావేశం విజయవంతం




కుప్పం( రిపబ్లిక్ న్యూస్) జూన్ 26
కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించే ఉద్దేశంతో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం 4:00 గంటల నుండి 6:00 గంటల వరకు కుప్పం పార్క్ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో APSRTC వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం డా. సురేష్ బాబు , గౌనివారి శ్రీనివాసులు గారు , రాజ్ కుమార్ గారు, శెల్వరాజా గారు, కడ సలహాదారు కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు, మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా APSRTC వైస్ చైర్మన్ శ్రీ పి.ఎస్. మునిరత్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రజల అభిప్రాయాలను నేరుగా పాలనలోకి తీసుకురావడం పట్ల ఎల్లప్పుడూ నిబద్ధత చూపుతారు. అదే స్ఫూర్తితో కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధికి ముందుగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ఎంతో అవసరం. ప్రతి ఒక్కరి సూచనను గౌరవంగా పరిగణించి, పార్క్ను ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటాము."ఈ సమావేశంలో వచ్చిన ప్రజా సూచనలను కడ మరియు కుప్పం మునిసిపాలిటీ అధికారుల సమీక్ష అనంతరం, తగిన ప్రణాళికతో అభివృద్ధి చర్యలు చేపట్టనున్నాయి.